# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అన్ని శాఖల ఉద్యోగులు ఒక కుటుంబ సభ్యులుగా పని చేయాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను గుర్తించాలి
- చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

2 లో




సూర్య దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 23 | అక్టోబర్ | 2024 | పేజీలు : 20






# దీపావళికైనా రైతు భరోసా అందేనా



మరిపెడ,అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): దీపావళికైన రైతు భరోసా అందేనా అని రైతులు కోటి ఆశలతోటి ఎదురుచూస్తున్నారు. దసరా పాయె రైతు భరోసా రాకపాయే రైతు భరోసా రాకపోవడంతో సన్న,చిన్న కారు రైతులకు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చలేదు ఇప్పటివరకు రైతు భరోసా అందించడంలేని ప్రభుత్వం....రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే పెట్టుబడి సాయం రైతు భరోసా నూతన ప్రభుత్వంలో ఇంతవరకు రాకపోవడంతో రైతులు నిరాశకు గురి అవుతున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల తిప్పలు తీర్చేవాడని పెట్టుబడి సహాయనికి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి చిన్న సన్నకారు మిగతా 2లో..

- దసరా పాయె...రైతు భరోసా రాకపోయే
- దీపావళికైనా వచ్చేనా
- సన్న,చిన్న కారు రైతులకు ఇబ్బందులు
- రైతులకు రైతు భరోసా వచ్చేది ఎప్పుడో
- ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలు

---



8 లో

## నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే

# అనుమతుల మంజూరు

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- ఆక్యుపెన్సి భవన అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు

# రోడ్డెక్కిన పోలీసుల భార్యలు

- బెటాలియన్ లో క్వాలిఫైడ్ ఉద్యోగం సాధించిన బిచ్చగాండ్ల కంటే అధ్వానంగా విధులు
- గడ్డిపీకడం,చెత్త ఊడ్వడం కోసం కానిస్టేబుల్‌గా ప్రచారం
- రోల్ కాల్స్, మూవ్ మెంట్, అడర్లీ పేరుతో కుటుంబాలకు దూరం

2 లో



# వరంగల్‌లో పొట్టేల్ సినిమా యూనిట్ సందడి



2 లో

## సొంత వైద్యం వికటించి ట్రైనీ నర్సింగ్ విద్యార్థి మృతి

- విచారణ చేపట్టిన పోలీసులు

5 లో



## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 (మేజర్ న్యూస్): జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తూ ములుగు చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలని, వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని, జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్దిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలసి మంత్రి ములుగు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించిన అనంతరం అంచనాలను తయారుచేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి పనితనాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు ఉపయోగపడే పనులను చెయ్యాలని సూచించారు. ప్రభుత్వం నుండి విడుదలవుతున్న నిధులను ప్రజలకు ఉపయోగపడే పనులను చేస్తూ సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజల సమస్యలు తెలుసుకుంటారని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ పథకం కింద పంట పొలాలకు వెళ్లే దారిలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవడంతో పాటు చెక్ డాముల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు వాటికి ఉపయోగించుకోవాలని, గ్రామాలలో ఈ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు చేపట్టవలసిన పనులపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరకు మేడారం గ్రామంలో భక్తులకు ఉపయోగపడేలా శాశ్వత పనులు చేపట్టాలని అన్నారు.




ప్రతి శాఖ అధికారి తన క్రింది స్థాయి సిబ్బందితో నిత్యం సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్దిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా శీఘ్రగతిన మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు.

జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఒ చిత్రమిశ్రా లతో కలసి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద 52మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 చొప్పున మొత్తం 52 లక్షల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను మంత్రి అనసూయ సీతక్క అందజేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కే సత్య పాల్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ విజయ భాస్కర్, నేషనల్ హై వే, పంచాయితి రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లుఎస్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఒ లు, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దీపావళికైనా రైతు భరోసా అందేనా

మొదటి పేజీ తరువాయి..

రైతులకు ఇబ్బందులు తప్పించిన నాయకుడు కేసీఆర్ అని రైతులు ఆరోపణ.పెట్టుబడికి రైతుబంధు కింద రబీ,ఖరీఫ్ సీజన్లో ఎకరానికి 5000 రూపాయలు సహాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం. డిసెంబర్ 2023 లో ఏర్పడిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు భరోసా పేరుతో నూతనంగా ప్రారంభించి ఎన్నికలలో ఎకరానికి 7500 చొప్పున ఇస్తామని ఎన్నికల్లో హామీలు ప్రకటించింది.కానీ ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేక పోతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దసరా బోనస్ గా ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే.గత ప్రభుత్వం రైతుబంధు పేరిట గుట్టలు వెంచర్లు బీడు భూములు వ్యవసాయం సాగు చేయని భూములకు కూడా డబ్బులు ఇచ్చిందన్న ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళిక తో సాగు మాత్రమే రైతు భరోసా పథకం కానీ దసరా పాయె దీపావళి దగ్గరికి వచ్చే దీపావళికైన రైతులకు రైతు భరోసా అందేనా అని ఆశతోటి రైతులు ఎదురుచూస్తున్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో రైతుబంధు ఇవ్వడం జరిగిందని ఆరోపించి తద్వారా నూతన విధివిధానాలను రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా గ్రామాలలో రైతుల సమావేశం నిర్వహించి రైతు భరోసా కు సంబంధించిన సలహాలు సూచనలు తీసుకున్నారు.వారు స్వీకరించిన సమాచారాన్ని బట్టి విధివిధానాల రూపొందించి దసరా పండుగ రోజు రైతు భరోసా కార్యక్రమం ప్రారంభిస్తారు అని రైతులు వేచి చూశారు.దసరాకు అందని రైతు భరోసా దీపావళికైనా అందుతుందా అని రైతులు పొడిగా పలు కాస్తున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సబ్ కమిటీ నివేదిక పంపిన తరుణంలో విధివిధానాల రూపొందించిన తర్వాత రాబోయే పంట కాలం నుంచి రైతుల ఖాతాలో రైతు భరోసా పంట సాయం అందిస్తామన్నారు చెప్పిన సంగతి తెలిసిందే.గత ప్రభుత్వంలో ఇచ్చిన రైతుబంధును కొనసాగించకుండా రైతు భరోసా పేరుట రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయమే జీవనాధారమైన రైతులకు ప్రభుత్వం భరోసాగా ఉండాలని పలువురు కోరుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని దీపావళికైన రైతు భరోసా పథకాన్ని అమలు చేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలన్నారు.

### వరంగల్‌లో పొట్టేల్ సినిమా యూనిట్ సందడి

వరంగల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)హీరో యువ చంద్రశేఖర్ హీరోయిన్ అనన్య నాగమల్ల నటిస్తున్న పొట్టేల్ మూవీ యూనిట్ వెంకటరమణ థియేటర్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25 అక్టోబర్ న ప్రేక్షకుల ముందుకు పొట్టేలు సినిమా రాబోతుందని ప్రేక్షకులు తమ మూవీని ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డెక్కిన పోలీసుల భార్యలు

### ఒకే రాష్ట్రం ఒకే పోలీసు వ్యవస్థ ఉండాలంటు డిమాండ్

### ఏక్ పోలీస్ అమలు చేయాలని రోడ్డు పై

### నిరసన చేపట్టిన పోలీసు కుటుంబాలు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్22 మేజర్ న్యూస్(సూర్య): ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ వ్యవస్థ ఉండాలని ఏక్ పోలీస్ అమలు చేయాలని బెటాలియన్ పోలీస్ కుటుంబాలు డిమాండ్ చేశారు. మంగళవారం బెటాలియన్ లో ఉద్యోగం చేస్తున్న పోలీస్,పోలీస్ కుటుంబాలు మానసిక వేదనకు గురౌతున్నామని బెటాలియన్ లో ఉద్యోగం చేస్తున్న పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కి నిరసన చేపట్టి వారి బాధలను వెల్లడించారు. ఏఅర్, సివిల్ పోలీసుల కాకుండా బెటాలియన్ ఉద్యోగులు చదువు కొని క్వాలిఫైడ్ తో ఉద్యోగం సాధించిన డ్యూటీ విషయంలో బిచ్చగాండ్ల కంటే అద్వనంగా మా జీవితాలు తయారైనాయని ఆవేదన చెందుతున్నారు.గడ్డి పీకడం,చెత్త ఊడ్వడం కానిస్టేబుల్ల పని చదువు కొని పోలీస్ ఉద్యోగం సాధించిన వారి గురించి ఆనంద పడాలో లేదా దు:ఖ పడాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. రోజు వారు బెటాలియన్ లో చేస్తున్న డ్యూటీ గడ్డి పీకడం, చెత్త ఏరడం, చెట్లు నరకడం, ఉప్పరి పని చేయడం వారి పని అని పోలీస్ కుటుంబాలు వారి పిల్లలు పడుతున్న బాధలను చెప్పుకున్నారు. పెద్ద సార్లకు చెప్పే సాహసం చేయలేక లోలోపల కృగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఆగమౌతున్న జీవితాలు





బెటాలియన్ లో ఉద్యోగం చేస్తున్న పోలీస్ డ్యూటీ ల పేరు తో నెల కు ఒక్కసారి కూడ ఇంటికి రాని పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. రాక రాక ఇంటికి వస్తే రోల్ కాల్స్, మూవ్ మెంట్స్, అడర్లీ పేరుతో కుటుంబాలతో స్వేచ్ఛగా గడిపే కొద్ది పాటి సమయం కూడ లేకుండ పోతుందని వాపోతున్నారు. ట్రాన్స్ ఫర్ చేయడం రెండు మూడు నెలలకు రికార్డ్ పేరులతో మళ్లి పిలిపించడం జరుగుతుందని అన్నారు. ఇలా డ్యూటీల పేరుతో కుటుంబాలతో గడపక పోవడం వలన మా పిల్లలకు తండ్రితో సంబంధాలు దూరం అవుతున్నాయని అవేదన చెందారు. ఇంట్లో ఆడవారు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆడవారే హస్పటల్ చుట్టు తిరగవల్సిసిన పరిస్థితులు నెలకొట్టున్నాయి. డ్యూటీల పేరుతో ఇంటికి రాని పరిస్థితుల వలన మా కుటుంబాల జీవితాలు ఆగమౌతున్నాయని బాధలను వెలిబుచ్చారు.

### కుటుంబాల కు హామి ఇచ్చిన కమాండెంట్

బెటాలియన్ లో పోలీస్ ఉద్యోగం చేస్తున్న పోలీసులకు ఏఅర్, సివిల్ పోలీసులకు ఉండే విధంగా డ్యూటీ సమయం ఉండాలని రాష్ట్ర మంతంట ఏక్ పోలీస్ అమలు చేయాలని నిరసన చేస్తున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాలను కమాండెంట్ వచ్చి మీ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకుపోతానని హామి ఇస్తూ అందరిని బెటాలియన్ కు తీసుకోవడం జరిగింది. దానితో వారికి ఏలాంటి న్యాయం జరుగుతుందోనని నగర కాలనీ వాసులు భాధిత కుటుంబాలు బంధువులు వేచి చూడాల్సిందే.

# జె ఎస్ ఆర్ ను అభినందించిన ఎంపీ ఈటెల రాజేందర్

### రానున్న రోజుల్లో బీజేపీ జెండా ఎగరవేస్తం-జె ఎస్ ఆర్




భీమదేవరపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: బీజేపీ సభ్యత్వ నమోదు లో బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి(జె ఎస్ ఆర్ )యొక్క రిఫరల్ లింక్ ద్వారా6666 సభ్యత్వ మార్క్ దాటడం పై మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అభినందించి,హర్షం వ్యక్తం చేసి శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా జె ఎస్ ఆర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తల కృషి వల్లనే 6666 మార్క్ చేరుకోగలిగానని,జాతీయ వాదాన్ని సిద్దంతగా, దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో పాలు పంచుకోవడం సంతోషంగా వుందని అన్నారు,దేశంలో నరేంద్ర మోడీ పాలన పట్ల యువత,కార్మికులు,మహిళలు బీజేపీ పార్టీ లో చేరేందుకు ముందుకు వస్తున్నారని,కార్యకర్తలందరిని పార్టీ గుర్తిస్తుందని,పార్టీ కి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు.గతంలో పాలించిన బిఆర్ఎస్ కి ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ పార్టీ కి తేడా ఏమి లేదని విమర్శించారు.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ఎద్దేవా చేశారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ లో బీజేపీ జెండా ఎగరవేస్తమని ధీమా వ్యక్తం చేశారు.

## హైటెన్షన్ విద్యుత్ వైరు తెగి కాడెద్దు మృతి



భీమదేవరపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: మండలంలోని గట్లనర్సింగాపూర్ కి గ్రామానికి చెందిన వేల్పుల రవీందర్ అనే రైతుకు చెందిన కాడెడ్ల ను ములుకనూర్ శివారు లోని తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం సాయంత్రం కట్టేశాడు . మంగళవారం తెల్లవారు జామున సదరు రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్ళి చూడగా కాడెద్దు చనిపోయి ఉన్నట్లు గుర్తించాడు.రాత్రి సమయంలో హై టెన్షన్ వైరు తెగి ఎద్దు పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపారు. పక్కనే ఉన్న మరో ఎద్దు కు ప్రమాదం తప్పింది కాగా ఎద్దు చనిపోయిన విషయాన్ని గమనించిన రైతు సమీపంలోని ట్రాన్స్ఫార్ ఆఫ్ చెసి విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు రైతు తెలిపారు.తన జీవన ఉపాధి కాడేడ్ల తోనే అని బోరున విలపించాడు ఎద్దు విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని అధికారులు న్యాయం చేయాలని తనను ఆదుకోవాలని రైతు కోరాడు



# వలస నిరోధక చట్టాన్ని అమలు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్




వెంకటాపురం నూగూరు అక్టోబర్ 22 సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట గవర్నర్ తో సంప్రదించి ఆదివాసుల అభివృద్ధి,శాంతి భద్రతలు,నిబంధనలు రూపొందించడానికి రాష్ట గవర్నర్ అధికారి ఇవ్వడం జరిగిందని .ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్యకార్యకర్తలుసమావేశంమంగళవారంఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయి. 1959లో షెడ్యూల్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ఫర్స్ రెగ్యులేషన్ యాక్టు అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా రాతపూర్వక ఒప్పందంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న స్థిరాస్తులను ఆదివాసుల నుండి బదిలీ చేయడాన్ని నిషేధించిందని అన్నారు. 1959 చట్టాన్ని సవర్ణ చేసి 1970 చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అనుకూలంగా భూమి బదిలీ చేయడానికి పూర్తిగా నిషేధించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాల పరిధిలో విచ్చల విడిగా ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. వలస గిరిజనేతరులు రాజకీయ అండదండలతో ఏజెన్సీలోకి వలసలు వచ్చి వ్యాపారాలు చేసి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను, ఆదివాసి భూములను కబ్జా చేశారని వాపోయారు. గిరిజనేతరుల వలసలను అడ్డుకోవాల్సిన ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై ఆదివాసి జీవన విధానాన్ని సాంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసి జీవన మరణం పోరాటంలోకి నెట్టివేసిందని ఆదివాసి చట్టాలను కాపాడుతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరినేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు.గిరిజనేతరులు వలసలు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేత రులు వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ నిత్యవసర వస్తువులను అధిక ధరలు అమ్ముతూ కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. వలస గిరిజనే తరుల దాడులతో మనుగడ కోల్పోతున్న ఆదివాసుల హక్కులు చట్టాల రక్షణకై భవిష్యత్తులో ప్రభుత్వం ఐదో షెడ్యూల్ నిబంధనలకు లోబడి రూపొందించాలని వలస గిరిజనేతరులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారి పట్ల

# తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### పాఠశాల నుండి పారిపోయిన బాలుడిని బంధువులకు అప్పగింత

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్



ఏటూరు నాగారం అక్టోబర్ 22. మేజర్ న్యూస్ సూర్య: పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలి. ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు మండల కేంద్రంలో మంగళ వారం స్పోర్ట్స్ పాఠశాల ఏటూరు నాగారం నుండి ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్ల గూడెం గ్రామానికి చెందిన జజ్జరి సుమలత. ఆనంద్ ల కంటే కుమారుడు ముకేష్ 11 సం రాలు. పాఠశాల నుండి పరిపోయిన బాలుడిని బంధువులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.బాలుడు 21/10/2024న తల్లి పిల్లాడిని పాఠశాలకు తీసుకొని వచ్చి పాఠశాలలో అడ్మిషన్ చేయిూచి తిరిగి ఇంటి కి వెళ్లడం జరిగింది. పిల్లవాడు చదువు కోవడం ఇష్టం లేక పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం తీసుకోని ఎవరికీ తెలియకుండా పాఠశాల నుండి బయటకి వచ్చి జాతీయ రహదారిపై పరిపోతుండగా అటూగా కానిస్టేబుల్ అజయ్ కి కనిపించడంతొ పోలీసు స్టేషన్ తీసుకొని వచ్చి బాలుడి యొక్క సమాచారం తల్లి తండ్రుల కు పాఠశాల వారికి తెలిపి వారి బంధువు చింత హరికృష్ణ కి అప్పగించడం జరిగింది.పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలిపిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలిని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారికి ఇష్టం ఐతేనే దూర ప్రాంతాలలో పాఠశాలకు పంపించాలి అన్నారు పిల్లల ఇష్టాలను గౌరవించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని అన్నారు.. దూర ప్రాంతాల్లో చదవడం మీ యొక్క పిల్లలకు ఇష్టం లేకపోతే బలవంతంగా పిల్లలను పాఠశాలలకు పంపిస్తే ఈ విధంగా పాఠశాల నుండి బయటకి వచ్చి పారిపోవడం జరుగుతుందన్నారు. పిల్లల యొక్క ఇష్ట ఇష్టాలు తెలుసుకొని గౌరవించి వారికి నచ్చజెప్పి మంచి మార్గంలో ప్రయాణించే విధంగా వారికి తెలపాలన్నారు. పాఠశాల నుండి పారిపోతున్న విద్యార్థిని గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన కానిస్టేబుల్ అజయ్ ని ఎస్సై ఈ సందర్భంగా అభినందించారు.

# మృతుడి కుటుంబానికి రూ.3 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

చెన్నారావుపేట అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.3 లక్షలను చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్ మంగళవారం అందించారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలస్వామి ఎస్ బిఐ బ్యాంకులో ఇతీవల పంట రుణాన్ని తీసుకున్నాడు. అదే సమయంలో ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ను చేసుకున్నాడు. ఇటీవల అతను మరణించడంతో అతని కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ కింద రూ.3 లక్షలు మంజూరయ్యాయి. ఆ డబ్బులను మృతుడి భార్య రత్నమేరికి అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్ ఆఫీసర్ కట్టస్వామి, క్యాష్ ఆఫీసర్ నవనీత చారి, సిబ్బంది సదిరం రాజు, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ముసుగులో దొంగతనానికి పాల్పడిన దుండగుడి అరెస్ట్

### డమ్మీ పిస్టల్ చూపించి దొంగతనాలు

### అనేక జిల్లాల్లో దాదాపు 15 కేసులు

దామెర సూర్య(మేజర్ న్యూస్): డమ్మీ పిస్టల్ తో బెదిరించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయల వెంకటేశ్వర్లు అనేవ్యక్తి 2006 సంవత్సరంలో ప్రజా ప్రతిఘటన పార్టీలో కొరియర్ గా పనిచేసి,2007 సంవత్సరంలో అప్పటి ఖమ్మం ఎస్పీ ముందు లొంగిపోయినతర్వాత తను ఏపని చేసినా ఎక్కువ డబ్బులు రాకపోవడంతోఖమ్మంజిల్లాఏరియాలోని కిరాణం షాపుల దగ్గరికి వెళ్లి మాజీ నక్సలైట్ అని చెప్పి డబ్బులు వసూలుచేస్తున్నప్పటికి అనుకున్నంత డబ్బులు రాకపోవడంతో జల్సాలకు మరిగి ఈజీ మనీ అన్వేషణలో భాగంగా డమ్మీ తుపాకీ కోఠిలో కొనుగోలు చేసి కిరాణం షాపుల వారికి చూపించి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ, జీవితాన్ని కొనసాగిస్తున్న సమయంలో ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల పరిధిలో జరిగిన సంఘటనల ఆధారంగా పేపర్లలో న్యూస్ రావడంతో అక్కడ నుండి పరారై, మరల ఆ ఏరియా ప్రాంతాలకు వెళ్తే అందరు గుర్తుపడతారని గత 4 రోజుల క్రితం హైదరాబాదులోని కోఠి కి వెళ్లి800 రూపాయలతో నకిలీ తుపాకి కొనుగోలు చేసి వరంగల్ లో నక్సలైట్ల ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలుసుకొని21వ తేదీన ఖమ్మం నుండి ట్రైన్ ద్వారా వరంగల్ కి చేరుకొని సోమవారం రాత్రి12గంటల సమయంలో ములుగు రోడ్డు వద్ద ఆటోఎక్కి గూడెప్పాడు వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఊరుగొండ గ్రామ రోడ్డు ప్రక్కన గల కందికొండ సంపత్ యొక్క ఒక కిరాణం షాప్ కనిపించగా దిగి చుట్టుప్రక్కల ఎవరు కనిపించకపోవడంతో షెటర్ కొట్టి కిరాణం షాప్ యజమాని కందికొండ సంపత్ ను లేపి,సిగరెట్ కావాలని అడగి,సిగరెట్ ఇస్తుండగా జేబులో ఉన్న డమ్మీఎయిర్ గన్ ని తీసిఅతనికి చూపించి నేను మాజీ నక్సలైట్ అని డబ్బుల కోసం బెదిరించగా సంపత్ లేవని చెప్పడంతో అతన్ని కాళ్లతో తన్ని,కింద పడేసి ఎయిర్గన్ చూపిస్తూ అతని గళ్ళపెట్టలో ఉన్న రెండు వేలు తీసుకుని నేను నక్సలైట్ పార్టీకి చెందిన వ్యక్తిని ఈ విషయం ఎవరికైనా చెప్తే మళ్లీ మధ్యరాత్రి ఎప్పుడైనా వచ్చి చంపేస్తా అంటూ బెదిరిస్తున్న క్రమంలో సదరు బాధితుడు అప్రమత్తమై గట్టిగా పట్టుకుని కేకలు వేయడంతో,చుట్టుపక్క లవారు వచ్చిడమ్మీ ఎయిర్ గన్ ని లాక్కొని, అతన్ని పట్టుకొని 100 కి డయల్ చేయగా పెట్రోలింగ్ సిబ్బంది అదుపులోకి తెసుకొని సదరు షాపు యజమాని కందికొండ సంపత్ పిర్యాదు మేరకు ధామెరఖిఐ అశోక్ కేసునమోదు చేసి అతన్ని రిమాండ్ కుతరలించనైనది.ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిరణ్ కుమార్,పరకాల రూరల్ సీఐ రంజిత్ రావ్,ఎస్సైకొంక అశోక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యత సాధించాలి

### శిక్షణ కేంద్రం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఐటిఐ కళాశాల ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆధునిక శిక్షణా కేంద్రం వర్క్ షాపు నిర్మాణ పనులను పరిశీలించి డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వర్క్ షాపులో ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు. పనులకు ప్రత్యామ్నయంగా పరికరాలు ఏర్పాటు ను పరిశీలించాలని.ప్రిన్సిపాల్ కు సూచించారు. ఎం ఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణా కేంద్రంలోని





సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శిక్షణలో పూర్తిస్థాయిలో మెలకువలు సాదించాలని సూచించారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాల పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టిందని, ఆధునిక శిక్షణా కేంద్రంలో 6 ట్రేడ్ లలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుకు అవకాశం ఉందని, మీ మిత్రులకు తెలియచేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు, సాంకేతికతను మెరుగుపరచడంలో విద్యార్థుల కు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ వెనుకభాగంలో నిర్మిస్తున్న వసతి భవనాన్ని పరిశీలించి అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాస రావు, శిక్షణా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో తేమ లేకుండా రైతులు తీసుకురావాలి




### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 22 (మేజర్ న్యూస్): రైతులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం 2024 – 25 సంవత్సరానికి మార్కెట్ సీజన్ ఖరీఫ్ పత్తి మార్కెటింగ్ సీజన్ నందు సిసిఐ వారిచే ప్రతి కొనుగోలు చేయించుట గురించి జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంటివద్ద నుండి తెచ్చేటప్పుడు పత్తిని ఆరబెట్టి తేవాలని సూచించారు. ఇట్టి సమావేశం నందు రైతు సోదరులు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర 7521కి వారి పత్తిని సిసిఐ సెంటర్లలో అమ్ముకొనని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందగలరని కోరినారు. పత్తి విక్రయాల సమాచారం తెలుసుకు నేందుకు వీలుగా ఈ సీజన్లో మార్కెట్ అధి కారులు సాంకేతికతను





అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంతో పత్తిని ఎక్కడ, ఎంత మొత్తం విక్రయించాలి, డబ్బులు ఎప్పుడు బ్యాంకులో జమ చేస్తారనే సమాచారం కోసం రైతులు ఇబ్బందులు పడేవారు. పత్తి క్రయవిక్రయాల్లో అక్రమాలను అరికట్టడంతో పాటు, రైతులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా వాట్సాప్ సేవలను అందుబాటు లోకి తెచ్చారు. రైతులు వాట్సాప్ నెంబరును నమోదు చేసుకొని 'హాయి' అని సందేశం పంపడంతో పాటు తమ ఆధార్కార్డు నమోదు చేస్తే కావాల్సిన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంది. పత్తి రైతులు 88972 81111 నెంబరును నమోదు చేసుకోండి. సిబ్బంది తేమ శాతం నిర్ధారణ పై క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన చేసుకొని , కోనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా వచ్చే 150 రోజుల పాటు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు సేకరణ పూర్తి స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయంతం చేయాలనీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్య వైశ్య మహా సభ జిల్లా కోశాధికారిగా శ్రీరాం రవీందర్



పరకాల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా అర్య వైశ్య మహా సభ కోశాధికారిగా పరకాల పట్టణానికి చెందిన శ్రీ రాం రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. హనుమకొండ జిల్లా అర్య వైశ్య మహా సభ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోట సురేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన్ రావు , కోశాధికారిగా శ్రీరాం రవీందర్ ను హనుమకొండ జిల్లా అర్య వైశ్య మహా సభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పరకాల వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్: దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా తెలిపారు. మంగళవారం దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ మీద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన దేవాదుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ లో భాగంగా సంబంధిత వారికి నోటీసులను త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ సంబంధిత అధికారులు, సర్వేయర్లను కో ఆర్డినేట్ చేసుకొని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి భూ సేకరణ పనులు త్వరగా అయ్యేలా పని చేయాలన్నారు .సమావేశం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ ఏవో మన్సూరి, జనగాం ఆర్డీఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ జూఈ సుధీర్, ఈఈ,డిఈ లు, ఏఈ లు, రెవిన్యూ కి సంబందించి నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథ్ పల్లి, బచ్చన్నపేట, జనగామ, లింగాల ఘనపూర్, దేవరుప్పుల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అవగాహన సదస్సు

### 'ముఖ్యఅతిథి గా హాజరైన జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య





హనుమకొండ , అక్టోబరు 22 , మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్య వంత మైన జీవనశైలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగా హన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగ, ధ్యాన ఆసనాలు, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఆర్యజనని ఫౌండేషన్ అధ్యక్షులు అనుపమ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులు ఏకాగ్రతతో వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక శిక్షణా కేంద్రం వర్కు షాపు నిర్మాణ పనులను పరిశీలించి డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి అయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్కు షాపులో ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు.ఎం ఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు, శిక్షణా కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నా యని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టిందని, ఆధునిక శిక్షణా కేంద్రంలో 6 ట్రేడులల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇట్టి కోర్సుల్లో ప్రవేశాలపై మీ బంధు, మిత్రులకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాస రావు, శిక్షణా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# షెడ్యూలు కులాల అభ్యున్నతికి నిరంతర కృషి

### జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా




జనగామ అర్బన్, అక్టోబర్ 22 , మేజర్ న్యూస్: షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదా యంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు, స్టడీ సర్కిల్ భవనం ల ఏర్పాటు మొదలగు అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మా పరిధిలో ఆర్థిక సహాయం అందించే కేసులు పెండింగ్ లో లేవన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు.వసతి గృహాల విద్యార్థులందరూ ఒకే చోట విద్యను అభ్యసించే విధంగా స్టేషన్గన్పూర్ నియోజకవర్గ పరిధిలో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంబేద్కర్ భవనం, స్టడీ సర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే తగిన భూమి ని కేటాయిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాన్యమైన విద్య ను అందించడానికి కొత్త బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిస్తామని చెప్పారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్,ఏసిపి లు, కమిటీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, రాగల్ల ఉపేందర్, జి కృష్ణ, సత్యనారాయణ, లింగయ్యతదితరులు పాల్గొన్నారు.




# సొంత వైద్యం వికటించి ట్రైనీ నర్సింగ్ విద్యార్థి మృతి

### విచారణ చేపట్టిన పోలీసులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: ట్రైనీ నర్సింగ్ విద్యార్థి తనకు తాను సొంత వైద్యం చేసుకుని మృతి చెందిన ఘటన భూపాలపల్లి పట్టణంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో నివాసముంటున్న దుర్గం తిరుపతి కుమార్తె దుర్గం అంజలి నర్సింగ్ ట్రైనిగా వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తుంది ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అంజలికి జ్వరం రాగా ఆమె ఎవరి సలహా తీసుకోకుండా నేరుగా మెడికల్ షాపుకు వెళ్లి జ్వరం టాబ్లెట్స్, గ్లూకోజ్ బాటిల్ తెచ్చుకొని ఇంట్లో స్వయంగా వైద్యం చేసుకుంది ఈ క్రమంలో సోమవారం సాయంత్రం అంజలి అపస్మారక స్థితిలోకి వెళ్లి నోటిమాట రాకపోవడంతో వెంటనే వంద పడకల హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

అంజలి మృతిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## నాగేంద్ర స్వామి ఆలయంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పూజలు



గీసుగొండ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ప్రసిద్ధమైన ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు, శ్రీహర్ష,డాక్టర్ రోహిత్, కోశాధికారి రాజు,కొల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘంలో జఫర్ గడ్ మండలానికి పెద్దపీట

జఫర్ గడ్, అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఇటీవలఏర్పాటు చేయబడిన నూతన కమిటీ లో జఫర్ గడ్ మండల ఆర్యవైశ్యులకుపెద్దపీట వేయడంపైజిల్లా సీనియర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, నూతన కమిటీలో జిల్లా ముఖ్య సలహాదారులుగా నియమితులైన చిట్టిమళ్ళ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ పలు దశాబ్ధాలనుండి మండలంలోని ఆర్యవైశ్య సంఘం, అను బంధ సంఘాలు అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నా యన్నారు. ఇక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు.జిల్లా కమిటీలో ఎన్నికైన వారిలో రేవూరి రమేష్ ,రేవూరి శ్రీనివాస్ ,గందెసోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్ , దాంశెట్టి సోమన్న,గందె సీతారాములు, అంచూరి సురేష్ ,బజ్జూరి సంతోష్ కుమార్ ,బెలిదె హరిశంకర్ ,బోనగిరి నాగ రాజు, బెలిదె అక్షిత్ , అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య,ఇమ్మడి శ్వేత,దొడ్డ ఉమారాణి, తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

## వెస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో ప్రొబెల్ విద్యార్థుల ప్రతిభ



గణపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు ఈ ప్రోగ్రాం లో జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు ప్రోబెల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ గౌడ్ డైరెక్టర్ జగన్ ఎల్ యాదగిరి గౌడ్ లు కన్సోలేషన్ బహుమతులను అందజేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏదీ వేస్ట్ కాదని ప్రతిదాన్ని ఏదో ఒక ప్రోడక్ట్ కి ఉపయోగించాలని వేస్ట్ తడి చెత్త పొడి చెత్త వంట రూమ్ లో వేరుచేసి దాన్ని తిరిగి కంపోస్ట్ ఎరువు గా ఉపయోగించుకోవచ్చని వాడిన వస్తువుల్ని మళ్ళీ వాడవచ్చని అన్నారు. తడి చెత్తను కంపోస్ ఏరువు గాను ప్లాస్టిక్ ని తిరిగి మళ్లీ న్యూ ప్లాస్టిక్ గా తయారు చేయవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

### ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

గణపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని గణపురం మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య కోరారు. మంగళవారం గణపురం మండల విద్యావనరుల కేంద్రం ఆవరణ లో చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ను జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం దన్నారు. చెకుముకి పరీక్ష నవంబర్ 07న పాఠశాల స్థాయిలో, నవంబర్ 27న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిలో, డిసెంబరు 14,15, 16 తేదీలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో



ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 చదువుతున్న విద్యార్థులు అందరూ పరీక్షకు హాజరయ్యేలా సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి, తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

## స్కూల్ గేమ్స్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు గణపురం విద్యార్థి ఎంపిక



గణపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపురం జడ్పీహెచ్ విద్యార్థి ఎంపికైనట్లు హెచ్ఎం సతీష్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలెక్షన్సలో భాగంగా ఈ నెల 20న హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగంలో భూపాలపల్లి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా, గణపురం జడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న ఎండీ. షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ నెల 28వ తేదీన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు షారూఖ్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కాగా, షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, కుమారస్వామి, శకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరిత తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.



## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తాడ్వాయి అక్టోబర్ 22మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా కేంద్రంలోని డి యల్ ఆర్ ఫంక్షన్ హాలులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా భానోత్ రవి చందర్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి , పుష్పగుచ్ఛం అందజేసీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ముజఫర్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,మాజీ ఎంపిటిసి బత్తిని రాజు గౌడ్,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ యాషాడపు మల్లయ్య,జిల్లా నాయకులు తాండాల శ్రీను, రాపోలు సంజీవ రెడ్డి,చర్ప రవీందర్,మండల నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ,,మండల నాయకులు మంకిడి ప్రశాంత్,తోలేం కృష్ణ ,పుర్రి సమ్మయ్య,ఎనగంటి నరేష్, బొప్ప వినోద్,నునవత్ శ్రీను,కల్వల సమ్మయ్య, నార్లపూర్ గ్రామకమిటి అధ్యక్షులు మొక్క శ్రీను, తాడ్వాయి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్,కొప్పుల కార్తీక్,అలెం రాములు,పీరీల బొర్రయ్య , సిద్దబోయిన నర్సింగరావు , సిద్దబోయిన రమేష్,తదితర పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో పాడు బడ్డ బావుల్లో క్లోరినేషన్...!

### ప్రమాద భరితంగా ఉన్న బావులను పూడ్చివేయాలని జీపీ ఆధ్వర్యంలో నోటీసులు

### 'సూర్య' కథనానికి స్పందన

చెన్నారావుపేట అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో రోడ్లకు గురువైపుల ప్రమాద భరితంగా మారిన పాడు బడ్డ బావుల్లో గ్రామపంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయించారు. మంగళవారం 'సూర్య' దినపత్రికలో పాపయ్య పేటలో రోడ్ల పక్కనే ప్రమాద భరితంగా పాడుబడ్డ బావులు.. అని వచ్చిన కథనానికి గ్రామపంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు వెంటనే స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది దూడయ్య, యాకయ్యలతో కలిసి పాడుబడ్డ బావుల నుండి దుర్వాసన రాకుండా దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయించారు. అలాగే పాడుబడ్డ బావులలో చెత్తా, చెదారం, ఇతర వ్యర్థ పదార్థాలు వేయకూడదని చుట్టుపక్కల వారిని హెచ్చరించారు. అంతేకాకుండా తమ వ్యవసాయ భూముల్లో పాడుబడ్డ బావులు ఉన్న యజమానులు నాంపల్లి కొమురయ్య, బైరి యాదవ రెడ్డి, గుడ్ షెఫర్డ్ పాఠ శాల యాజమాన్యానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నోటీసులు అందించినట్లు తెలిపారు. నెల రోజుల్లో పాడుబడ్డ వ్యవసాయ బావులను పూడ్చివేయాలని



లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు పంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులను నియమించండి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: చిట్యాల, మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యుల నియామకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజి ఎంఎస్ ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు.సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టర్ త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు.పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పన నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహణ కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జిపి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి అక్టోబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు గాదరి యాకయ్య గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం వారి కుటుంబానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య 50 కేజీల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య మాట్లాడుతూ యాకయ్య గత 25 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తూ గ్రామానికి తమ సేవలు అందించారన్నారు ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు తాను ఉండడానికి కనీసం గూడు నీడలేని నిరుపేద కుటుంబానికి చెందిన యాకయ్య కుటుంబాన్ని పెద్దమనస్సుతోని గ్రామస్తులు దాతలు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆయన వెంట గ్రామస్తులు గిరుక సురేష్ మొర్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ బిక్షపతి డాక్టర్ శీను అజిత్ గుండ్లపల్లి అశోక్ గాదరి ఉపేందర్ శ్రీధర్ వెంకన్న కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## బొలెరో ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

### పొలంలోకి ఈడ్చుక వెళ్లిన బొలెరో

నెల్లికుదురు అక్టోబర్ 22 మేజర్ న్యూస్(సూర్య): అతివేగంతోడ్రైవింగ్ చేస్తూ శ్రీ ఇంప్రాటేక్ కు చెందిన బొలెరోస్కూటీ లో వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొంది. వివరాల్లోకివెళ్తేమంగళవారంమండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన కోరి హరీష్,బీరయ్య అనే తండ్రి కొడుకులువారి స్కూటీపై ఆలేరు స్టేజి వద్ద





నుండి గ్రామానికి వెళుతుండగ గ్రీన్ ఫీల్ హైవే లోపనిచేస్తున్న బనవాసి జమదగ్నిబొలెరోవాహనాన్ని అతివేగంగానడిపిరైతు వేదిక దగ్గరలో ఎదురుగా వచ్చిస్కూటీని ఢీకొనడంతో తండ్రి కొడుకులు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్ బాబు వివరాలు సేకరిస్తుండగా బీరయ్య పెద్ద కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని, ఢీకొన్నవాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించినట్లుఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

## కొత్తగా ఏర్పడిన పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల

భీమదేవరపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండలంలోని కొత్తగా ఏర్పాటు చేయబడిన గ్రామపంచాయతీలు వీరభద్ర నగర్ ముస్తఫా పూర్ నుండి విడిపోయి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడింది దీనికి స్పెషల్ ఆఫీసర్ గా ఎల్ పద్మ అగ్రికల్చర్ ఆఫీసర్ ను నియమించినట్లు సెక్షన్ 136 తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఆక్ట్ 2018 ఆర్డర్ ప్రకారం నియమించారు.భీమదేవరపల్లి మండలానికి చెందిన కొత్తపల్లి గ్రామపంచాయతీ నుండి సాయి నగర్ కొత్త గ్రామ పంచాయతీ గా రూపుదిద్దుకోగా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎన్ వీరేశం ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది.వీరు కొత్తగా గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లో ఎన్నిక జరిగే వరకు పరిపాలనా పరమైనటువంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందిస్తారని హనుమకొండ కలెక్టర్ గెజిట్ విడుదల చేశారు.

## సొంత వైద్యం వికటించి ట్రైనీ నర్సింగ్ విద్యార్థి మృతి

### విచారణ చేపట్టిన పోలీసులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 మేజర్ న్యూస్: ట్రైనీ నర్సింగ్ విద్యార్థి తనకు తాను సొంత వైద్యం చేసుకుని మృతి చెందిన ఘటన భూపాలపల్లి పట్టణంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో నివాసముంటున్న దుర్గం తిరుపతి కుమార్తె దుర్గం అంజలి నర్సింగ్ ట్రైని గా వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తుంది ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అంజలికి జ్వరం రాగా ఆమె



ఎవరి సలహా తీసుకోకుండా నేరుగా మెడికల్ షాపుకు వెళ్లి



జ్వరం టాబ్లెట్స్, గ్లూకోజ్ బాటిల్ తెచ్చుకొని ఇంట్లో స్వయంగా వైద్యం చేసుకుంది ఈ క్రమంలో సోమవారం సాయంత్రం అంజలి అపస్మారక స్థితిలోకి వెళ్లి నోటిమాట రాకపోవడంతో వెంటనే వంద పడకల హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు



పోలీసులు తెలిపారు. అంజలి మృతిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

IN THE COURT OF THE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSION AT :: MAHABUBNAGAR

I.A.No. of 2024
In
C.C.No. 28 of 2024

Between:
K. Manjula ...Complainant
And,
The Branch Manager AAkshara Chit Fund Pvt. Limited, Mahabubnagar and another ...Opposite parties

**NOTICE**

To
1. The Authorized Signatory Akshara Chit Fund Pvt. Limited, Registered Office #6-1-225, IInd Floor, Central Shopping Mall, Opp: Prodduturi Complex, Main Road, Hanmakonda, District Warangal (Opposite Party No.2)

Take notice that the above C.C. filed for return of chit amount with interest U/Sec.35 of the Consumer Protection Act, against you and another and it is posted on 30-10-2024 for your appearance, in person or through an Advocate in case you failed to appear before this Hon'ble Court on 30-10-2024 at 10:30a.m the petition will be decided by setting you as exparty.

// By the order of the Court//

**M. Chennayya Goud**
**Advocate, H.No.1-6-43/3/A,**
**Station Road,**
**Mahabubnagar Town and District**
**Cell No:9848895428**



## రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

### డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీతో సమావేశం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ పి. ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డి.ఆర్.ఎస్.సి) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. వరంగల్ ఎన్ఐటీ తో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్ ,సత్యనారాయణ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బాలికలు లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్: ప్రతీ అమ్మాయి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దసరా సెలవు లు ఉండడం తో మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మహిళల సంక్షేమం , బాలికల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ లకు, పిల్లల కు సమయానికి పౌష్టికహారం, ప్రి ప్రైమరీ విద్య ను అందిస్తున్నమని, అలాగే వైద్య శాఖ ద్వారా జిల్లా లోని మహిళలకు, పిల్లల కు మెరుగైన వైద్యం అందిస్తూ మహిళ లు, పిల్లలు పూర్తి ఆరోగ్య వంతులుగా ఉండేలా వైద్య శాఖ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా లో అనీమియా బాదితులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు . మహిళలు ఎదుర్కొనే సమస్య లకు సఖి సెంటర్ ద్వారా న్యాయపరమైన చేయూత ఇస్తున్నామని చెప్పారు. మహిళా పోలీస్ ల ద్వారా మహిళల రక్షణ మీద స్పెషల్ ఫోకస్ పెడుతున్నామన్నారు.జిల్లా లోని విద్యార్థులలో 70 శాతం మంది బాలికలే ఉన్నారని, ఏ పోటిల్లో చూసిన టాప్ 10 లో బాలికలదే పై చేయిగా ఉంటుందన్నారు . మన జిల్లా లో క్రీడా పోటీలు, కల్చరల్ పోటీలు ఇలా ఏ పోటీలు నిర్వహించిన బాలికలే ఎక్కువ మంది ముందుకు రావడం చాలా ఆనందం గా ఉందని తెలిపారు. ఈ పోటీతత్వం ఎప్పటికి ఇలాగే కొనసాగాలని ఇంటర్, డిగ్రీ తో చదువును ఆపేయకుండా పోటీ పరీక్ష లలో కూడా బాలికలు తమ ప్రతిభ ను చూపెట్టి జీవితం లో మంచి ఉన్నత స్థానం లో సెటిల్ అవ్వాలన్నారు. అమ్మాయిలు భవిష్యత్ కోసం ఎన్నో సాధించాలని కలలు కంటూ ఉంటారని ఆ కలలు సాకరం అయ్యేందుకు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు .చదువు తరువాత పెళ్లి చేసుకొని ఇంటికి పరిమితం కాకుండా మీలో ఉన్న ప్రతిభ ను బయట పెట్టి ఎవరి మీద ఆధార పడకుండా జీవితం లో మంచి స్టేజ్ లో స్థిర పడాలని పేర్కొన్నారు. విద్యార్థులే కాకా జిల్లా లోని వివిధ శాఖల్లో కూడా మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉండడం గమనార్హం అన్నారు . అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు. కార్యక్రమం లో కేజీవీబీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లు అందరిని అలరించాయి . కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డిఆర్డిఏ పీడీ వసంత, అంగన్వాడీ టీచర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్22 మేజర్ న్యూస్(సూర్య): భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ లు,భవన నిర్మాణాల అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎక్సైజ్ కాలనీ,వడ్డేపల్లి, మడికొండ,ఎల్బీనగర్,దేశాయిపేట ప్రాంతాల్లో నిర్మిత ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్ర స్థాయిలో కొలతలు వేసి నిర్ధారణ జరిపారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరియైన ధృవ పత్రాలు నమోదు చేసిన కొలతలు క్షేత్ర స్థాయి లో కొలతలతో సరిపోతే అనుమతులు జారీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి,ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్,ఎసిపి ఎర్షాద్,సానిటరీ ఇన్ స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# శిశుగృహను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

### మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు

### అందించాలని శిశు సంక్షేమ శాఖకు ఆదేశాలు

### హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు, కాగా శిశు గృహలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు, సరెండర్ చేసిన పిల్లలకు, రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాలమేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు. ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుచున్నారని ఒకరికి దత్తత ప్రక్రియకు ఎంపిక కాబడగా మరో ఇద్దరు ట్రైా లైన్ లో ఉన్నారని, మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియచేసారు. ప్రస్తుతం ఒకే శిశు గృహలో రెండు యూనిట్లు కొనసాగుచున్నవని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియచేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్ గా ఒక యూనిట్,మహబూబాబాద్ ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్ గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్ గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.అలాగే వెకెన్సీలో ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియచేసి నియామక ఏర్పాట్లకోసం చర్యలు తీసుకోవాలనిమరియు జిల్లాల్లో లోని గౌట్ మెటర్నిటీ హాస్పిటల్ మదర్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె లలితా దేవి,జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఇన్స్టిట్యూషనల్ ప్రొటెక్షన్ అధికారి ఎం మౌనిక, శిశు గృహ మేనేజర్ దూడం నగేష్, సోషల్ వర్కర్ సంగి చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

### వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లను ఆదేశించిన ఆర్ అండ్ బి కార్యదర్శి దాసరి హరిచందన

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 22, మేజర్ న్యూస్ సూర్య:జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి కార్యదర్శి దాసరి హరిచందన తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో





కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియా కాన్ఫెరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణం కోసం భూ సేకరణ ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేగవంతం చేస్తామని తెలిపారు. పరిహారం అందించుటలో నిర్వాసితులకు పారదర్శకంగా భూ సేకరణ చేస్తామని అన్నారు. భూ యజమానులకు పరిహారం అందించడంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణం ద్వారా అభివృద్ధికి ఊతమిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎయిడ్స్ పై అవాగాహన సదస్సు



మంగపేట, అక్టోబర్ 22, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో మంగళవారం న్యాకో సంస్థ ఆధ్వర్యంలో ది గాడ్ తెరిసా మహిళా మండలి సమక్షంలో విద్యార్థులకు హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఐ వి నిర్మూలన గురించి, హెచ్ ఐ వి ని ఎయిడ్స్ వ్యాధిగా మారకుండా తీసుకోవలసిన అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణోత్ బాలాజీ, ఓఆర్ డబ్ల్యు ఎస్ కల్పన, కుమారి, ప్రభావతి, సావిత్రి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే ఆందోళన వద్దు

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సి ఈ ఐ ఆర్. ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ .ఎం. ఈ. ఐ. నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి



అప్పగించాల్సిందిగా సూచించారు.ఫోన్లు రికవరీ మండలాల్లోని ఫోన్లు రికవరీ మిస్సింగ్ చోరీకి గురైన బాధితులు .బాధితుల మిస్సింగ్. చోరీలకు గురి అయిన ఫోన్లను ఎస్ .ఈ. ఐ. ఆర్. పోర్టల్ ద్వారా బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఫోన్ లను ట్రేస్ చేసి రికవరీ చేసి గుర్తించి. బాధితులకు అందించడం జరుగుతుంది అన్నారు . ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై ఎస్ కే తాజుద్దీన్. బాధితులు తదితరులు పాల్గొన్నారు



## బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

### నందగిరి రజనీకాంత్ అడ్వకేట్ నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ఖానాపురం అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మం డలం బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి రజనీకాంత్(అడ్వకేట్) ను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని నందగిరి రజనీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నందగిరి రజనీకాంత్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా మరియ నర్సంపేట నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో బీసీలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు



భీమదేవరపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ లోని శ్రీ రాజేశ్వరి గార్డెన్ లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ధర్మసాగర్ , కాజిపెట్ , మడికొండ కమలాపూర్, హసన్పర్తి, ఎల్కతుర్తి , ముల్కనూర్ ,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహంగా ఈ రక్తదానా పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తి డ్రింక్స్ అందజేశారు.

## కొమురం భీం జయంతి వేడుకలు



తాడ్వాయి అక్టోబర్ 22మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంద్రనగర్ లో మంగళవారం ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించు కున్నారు. మొదట కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆ యొక్క ఆశయాలు సేవలను విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోలం కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి పద్మజ,ఆర్ కవిత,బి శ్రావంత్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



ఖానాపూరం అక్టోబర్ 22,సూర్య మేజర్ న్యూస్ : అయోధ్య నగర్ గ్రామంలో శ్రీరామోజ్ రుక్మచారి తండ్రి పేరు సోమయ్య నిరుపేద రైతు కుటుంబం తన పాడి గేదె గడ్డి మెస్తూ ఉండగా విద్యుత్ వైర్లు తాకి షాక్తో గేదె మరణించింది. గేదె విలువ సుమారు 35 వేలు దాకా ఉంటుంది. అని గేదె యజమాని రుక్మ చారి వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మామ్ములని ఆదుకోని మాకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగమూర్తి, వర్ధరాజు తదితరులు ఉన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో లాభాలు




**ఎకరానికి 12 క్వింటాళ్ల దిగుబడి**

**యాసంగిలో ఇతర పంటకు అవకాశం**

**గులాబిరంగు పురుగు నివారణ**

**కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య**

గీసుగొండ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): అధిక సాంద్రత పత్తి సాగులో అధిక దిగుబడులు వస్తాయని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య అన్నారు.మంగళవారం పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్ ఆధ్వర్యంలో అమలవుతున్న అధిక సాంద్రత పత్తి సాగుపై, కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం,నాగపూర్ శాస్త్రవేత్తలు డా.శరవన్, డా.హోంరాజ బృందం అధిక సాంద్రతలో పత్తిసాగు పై మండలంలోని ఎలుకుర్తి హవేలీ, అనంతారం,గ్రామాల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య, సస్య రక్షణ శాస్త్రవేత్త డాక్టర్. రాజు మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగుచేస్తే పంటకాలం త్వరగా పూర్తవుతుందని, యాసంగిలో ఇతర పంటకూడా వేసుకోవచ్చని వారు తెలిపారు. గులాబీ రంగు పురుగు ఉధృతి నుంచి పంటను కాపాడుకోచ్చని కృషి విజ్ఞాన కేంద్రం తెలిపారు. ప్రస్తుతం పత్తి కాయ దశలో ఉన్న క్రమంలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, గీసుగొండ వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి స్మిత, నూజివీడు విత్తన సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ మురళీ, రాశి కంపెనీ ఆ.ర్బి.ఎం.ప్రదీప్, వేదా విత్తన సంస్థ ఎ.యం నార్సింగ్, ఏషియన్ అగ్రిటెక్ విత్తన సంస్థ ఆర్.ఎం చెన్నకేశవ, కె.వి.కె ఏం ప్రొఫెషనల్ హర్షరెడ్డి, సాయి,సుశ్రుత్ మరియు ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ



వేలేరు అక్టోబర్ 22 సూర్య న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మడికొండ లోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదిక లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రారంభించారు.కాజీపేట్, మడికొండ, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్ , ఇన్స్ స్పెక్టర్లు కిషన్, పులిరమేష్,తో యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యా యుల నిరసన**

చిట్యాల, అక్టోబర్ 22 మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయుల ఐదు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర సదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఐదు డిఏ లు పెండింగ్ బకాయాలను వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి నీ వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే టిపియుఎస్ బలపరిచిన అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కానుగుల రఘుపతి, గోపగాని భాస్కర్, గౌరవ అధ్యక్షుడు శ్రీరాం రఘుపతి, మారబోయిన మహేందర్, ఎద్దుల మనోహర్, తోట సతీష్, సుధాకర్, నీలిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# టిపియూఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు**

**దశల వారి ఆందోళన**

**టిపియుఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బాలాజీ రావు,**

**మండల అధ్యక్షులు రమణయ్య**




చెన్నారావుపేట అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): డిఏ, పిఆర్ సి ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా చెన్నారావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలను చేపట్టినట్టు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్)వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు పిన్నింటి బాలాజీ రావు, చెన్నారావుపేట మండల తపస్ అధ్యక్షులు తంగళ్ళ పల్లి రమణయ్యలు తెలిపారు.ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ద్వారా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డిఎ, పిఆర్ సి, పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారన్నారు. నేటి ప్రభుత్వమైనా ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఉపాధ్యాయులు భావించారని, దశాబ్దాల కాలంగా 1వ తేదీన జీతాల చెల్లింపు ఆనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సరికాదని అన్నారు.

**ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి**

ఐదు డిఏలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి ఖాతాల నుండి రావలసిన జిపిఎఫ్ లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు, మొదలైన ఏరియర్స్ బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉండి, అకౌంట్ లో జమకాక పోవడం పట్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు, తమ అవసరాల సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తపస్ తీవ్రంగా ఖండిస్తుందని, ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక చెల్లింపులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు నివేదన చేసినప్పటికి కనీస స్పందన లేకపోవడంతో తపస్ పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సమస్యల పరిష్కారం కోసం, ప్రతి ఉపాధ్యాయుడిని కదిలించేలా ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయ మిత్రులందరూ ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొని సమస్యల పరిష్కారానికి మనమే ఉద్యమానికి అండగా నిలబడదాం, ఉద్యమిద్దాం, సాధించుకుందామని తెలిపారు.ఈనెల 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల్లో సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాల సమర్పణ ఉందని, నవంబర్ 5న వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా ఉందని, నవంబర్ 23న ఇందిర పార్క్ వద్ద రాష్ట్రస్థాయి మహాధర్నాను చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా

**పరకాల మున్సిపల్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి**

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం**



పరకాల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య), అధైర్య పడవద్దు అండగా ఉంటానని పరకాల మున్సిపల్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి అన్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పూర్వ ఏబివిపి కార్యకర్త ఎండి మజార్ గత వారం రోజు ల క్రితం ఆక్సిడెంట్ ప్రమాదంలో మృతి చెందారు. వారికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మం గళవారం మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి బి య్యం, కిరాణ సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా బెజ్జంకి పూర్ణచారి మాట్లాడుతూ మృతుని కి భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని ఎవరైనా దాతలు వారి కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కృపేందర్ రెడ్డి, దాసరి రవి, మహమ్మద్ షఫి, అలీ, రాజేష్, క్యాతమ్ రమేష్ , కుర సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: అక్టోబర్ 22:మేజర్ న్యూస్ (సూర్య) మద్యం సేవించి వాహనాలను నడిపిన పుట్ట శ్రీను, రేవోజు శ్రీనివాస్, మున్నా ఆలం లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే. విద్యాసాగర్ రావు మంగళ వారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో ఆది ,సోమవారాల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసుల కు దొరికిపోయారు. శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. సదరు వ్యక్తులను కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి కుమార్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## నేటి నుండి మంచినీటి సహాయకులకు శిక్షణ

**చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్**

చెన్నారావుపేట అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): నేడు బుధవారం నుండి ఈనెల 26వ తేదీ వరకు నాలుగు రోజులపాటు గ్రామాల్లోని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తే మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావు పేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు 4 గంటల వరకు ఉంటుందని మిషన్ భగీరథ జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. గ్రామాలలోని మిషన్ భగీరథ మంచినీటి సహాయకులు శిక్షణ తరగతులకు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడు హుండీల లెక్కింపు

తాడ్వాయి అక్టోబర్ 22మేజర్ సూర్య: నేడు మేడారంలోని కళ్యాణ మం డపంలో హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీసీ కెమెరాల,పోలీసు బందోబస్తు నడుమ లెక్కించనున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరాటం



పరకాల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం నిరంతరం ప్రజా ఉద్యమాలను చేపడుతుందని, ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలో రెండో వార్డులో సిపిఎం శాఖ మహాసభలు నిర్వహించారు. సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ సిపిఎం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జాతీయ ఉద్యమ పోరాటంలో కమ్యూనిస్టులు విరోచితంగా పోరాటాలు నిర్వహించాలని, ఆనాటి నుంచే నిరుపేదల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా ఉంటుందని, ఎక్కడ సమస్య ఉన్న అక్కడ స్పందించే తత్వం కమ్యూనిస్టులదని అన్నారు. ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా, గెలిచిన ఓడిన ప్రజలను అంటిపెట్టుకొని ఉండే పార్టీ సిపిఎం అని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఎం పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపుకై, దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, విద్యార్థులు, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటాలు నిర్వహించే పార్టీ సిపిఎం అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, కార్పొరేటు సంస్థలకు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తుందని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలకు భారంగా మారుతున్న అవేమీ పట్టించు కోవడం లేదని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపడమే బిజెపి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, సాయి తేజ, సిద్దు, నరేష్ అనీల్, కుమార్ లు పాల్గొన్నారు.

**సిపిఎం పరకాల కమిటీ ఎన్నిక**

పరకాల లో జరిగిన సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం శాఖ కార్యదర్శిగా బొచ్చు కళ్యాణ్, కమిటీ సభ్యులుగా మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్, సాయి తేజల ను ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.

# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలో జయప్రదం చేయండి

ఏటూరు నాగారం.అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఈ రోజున సిపిఎం పార్టీ 6వ మండల మహాసభ ఎండీ యాకుబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సిపిఎం పార్టీ రెండవ జిల్లా మహాసభ ఆదివాసి ఉద్యమాల కేంద్రమైన ఏటూరునాగారం లో నవంబర్ 29, 30 నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలు జయప్రదం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశంలో బిజెపి అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాటాలు నిర్వహించింది. రైతు వ్యతిరేక చట్టాల కు వ్యతిరేకంగా సంస్కరణల ను వేగవంతం చేస్తూ పబ్లిక్ రంగా ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగాఅమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నది. అంతేకాకుండా జిల్లాలో ప్రధానంగా పోడు సాగుదారులకు పట్టాలి ఇవ్వాలని ములుగు జిల్లా రైతు లకు గోదావరి నుండి సాగునీరు అందించాలని జిల్లాలో ఫారెస్ట్ రెవెన్యూ మధ్య న ఉన్న వివాదాస్పద భూమి 40,000 ఎకరాలకు పైగా జిల్లాలో ఉన్నది ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాం. పార్టీ జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకుని ఈ మహాసభ తర్వాత పోరాటాలు రూపు దిద్దుకోని ప్రజలను సన్నద్ధం చేయడం కోసం ఈ మహాసభ వేదిక కానుంది. కావున




ప్రజలు. ప్రజాతంత్ర వాదులు. వ్యాపారస్తులు ఈ మహాసభలు జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీసభ్యులు ఎండి దావూద్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అరుణ్, వసంత నాగయ్య, యాకుబ్, చిటమట రమేష్, బండారి నరసింహులు. బోట కృష్ణ. బైరబోయిన విష్ణు. ఎట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు గురైన నాలిలక్ష్మిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తాడ్వాయి అక్టోబర్ 22మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బంధాల గ్రామానికి చెందిన నాలి లక్ష్మి సోమవారం అర్ధరాత్రి పిడుగుపాటుకు గురై తీవ్ర గాయాలతో ములుగు ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాల్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ పరామర్శించి, డాక్టర్లను వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజాఫర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ లు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## నిరుపేదల పెన్నిధి సీఎం సహాయనిధి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందిస్తున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఈ వృత్తిలో ఎక్కువ మంది కొనసాగే విధంగా గీత కార్మికులకు గ్రామాలవారిగా ట్రైనింగ్ ఇచ్చి సేఫ్టీ కిట్స్






అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్రం బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తే వాటికి ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్లు అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడటం లేదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన పదేళ్ళలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయం అంటే తప్పుడు నిర్వచనం వచ్చే విధంగా గతంలో ఉన్న పెద్దలు వ్యవహరించారని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాజకీయం అంటే అభివృద్ధి, సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారమనే కొత్త నిర్వచనంతో ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరి సహకారం ఉండాలని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ధి దారులకు 15లక్షల 44 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జులుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,బీసీ సంక్షేమాధికారి రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మాజీ ఎంపీటీసీ రజాక్ యాదవ్,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలి



### జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ

### చెన్నారావుపేట సొసైటీ ఆకస్మికంగా సందర్శన

### సన్మానించిన సొసైటీ చైర్మన్ ముద్దసాని, పాలకవర్గ సభ్యులు

చెన్నారావుపేట అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీని జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ సందర్శించారు. మంగళవారం ఆమె సొసైటీని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులకు రుణమాఫీకి సంబంధించిన రుణాలను సక్రమంగా అందిస్తున్నారా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. రుణమా ఫీకి సంబంధించిన రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నూతన రుణాలకు సంబంధించిన వాటిపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది జిల్లా సహకార శాఖ అధికారిని నీరజకు పూల బొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ



నోడల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఈగ వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట ఎస్ బిఐ మేనేజర్ మోహన్ కాంత్, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, ఇస్లావత్ గోపి, మంచాల సరిత వెంకటేశ్వర్లు, గూళ్ళ కవిత, సొసైటీ సిబ్బంది మహమ్మద్ సలీం, మంచాల శ్రీనివాస్, సాదు కట్టారెడ్డి, కొలగాని రాఘవులు, మాసాడి రమేష్, గొట్టె ప్రవీణ్, జాటోత్ రాజ్ కుమార్, జంగిలి ప్రదీప్, ఇళ్ల సమ్మయ్య, ఆవుల నరేష్, పాల్గొన్నారు.

# రాములు కుటుంబానికి అండగా ఉంటాం

### ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి



టేకుమట్ల అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : వెల్లంపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ గత పది రోజుల క్రితం టేకుమట్ల చలివాగులో ప్రమాదవశాత్తు చనిపోయిన సొల్లేటి రాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని,ఏలాంటి ఆపద వచ్చిన ముందుంటామని వెల్లంపల్లి మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసిల పోరం మండల మాజీ అధ్యక్షుడు సంగి రవి,మాజీ సర్పంచ్ మిట్టపల్లి వనమ్మచంద్రయ్యలు అన్నారు.మంగళవారం మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో బాధిత సొల్లేటి రాములు కుటుంబాన్ని మాజీ ఎంపిటిసి,మాజీ సర్పంచ్ లు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని కల్పించి మేము మీకు అండగా ఉంటామని ఓదార్చి తమ వంతుగా ఐదు వేల ఆర్థిక సాయం అందించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి సధాకర్ గౌడ్, ఫీల్ అసిస్టెంట్ బొజ్జపల్లి శంకర్, వాసాల రవీందర్,దార రాజేశం, శంకరయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు




చిట్యాల, అక్టోబర్ 22 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కొమురం భీం జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్ర పటానికి పూల మాలతో అలంకరించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. ఆదివాసీల హుక్కులు సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్, నాయకులు గురుకుంట్ల కిరణ్, నేరెళ్ళ ఓదేలు, మైదం శ్రీకాంత్, జేరుపోతుల ఓదేలు, నోముల శివశంకర్, అశోక్, సదయ్య, మాసు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ ఆర్ శంకరన్ 90వ జయంతి



గూడూరు అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోనిమచ్చర్ల ప్రాథమిక పాఠశాల లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ 90వ జయంతిని ప్రధానోపాధ్యాయులు ఈ ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పొర్నాంది రామయ్య హాజరై ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటానికి పూల మాల అలంకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శంకరం 22 అక్టోబర్ 1934న తంజావూర్ లో దక్షిణ భారతదేశంలోని తమిళ నాడు రాష్ట్రంలో ఒక తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అతను మధురైలోని అమెరికన్ కాలేజీ నుండి కామర్స్ లో పట్టభద్రుడు అయ్యాడని . పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచాడు. మొదటి ప్రయత్నంలో 1956 ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎస్ ) ఎంపికయ్యాడని . 1959లో కర్నూలు జిల్లా నంద్యాల సబ్ కలెక్టర్గా పని చేశారు. తర్వాత ఆయన అదిలాబాద్, ఖమ్మం ,నెల్లూరు జిల్లా కలెక్టర్గా పని చేశారని అప్పటి ఉక్కుగనుల శాఖ మంత్రి మోహన్ కుమార మంగళం వద్ద కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక సహాయకుడిగా మారారని. ఈ పదవిలో ఉన్నప్పుడు అతను 1971 -73 సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రానికి తిరిగి వచ్చారని. ఆ రెండు వేరు వేరు కాలాలకు ఈ పదవిని నిర్వహించారని. ప్రిన్సిపాల్ సెక్రటరీగా తన మొదటి పదవి కాలంలో అతను గిరిజన ప్రాంతాలలో ఒకే లైన్ పరిపాలన కోసం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థను స్థాపించారని సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు కేటాయించాల్సిన బడ్జెట్ వనరులను తగినంతగా అందించడానికి ప్రత్యేక కాంపోనెంట్ ప్లాన్ మరియు ట్రైబల్ సబ్ ప్లాన్లను ప్రవేశపెట్టారు. అతను దళితుల కోసం ప్రత్యేక పాఠశాలలను మరియు హాస్టలను ఏర్పాటు చేశారని అది చివరికి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చెందాయి .తెలంగాణ రాష్ట్రం విభజన తర్వాత అవి తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలుగా పిలుస్తారని. అలా వివిధ రాష్ట్రాల్లో గిరిజనాభివృద్ధి చేసిన తర్వాత ఆయన 1987లో పీపుల్స్ వార్ గ్రూప్ చేతిలో బందీ అయ్యాడు వారు తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్న సమయంలో అతన్ని అతని ఆరుగురు సహచరులను అపహరించారు. తర్వాత ఇతరులతో పాటు విడిపించబడ్డాడు ఇలా వివిధ పదవుల్లో పనిచేసే ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాడని . అతని సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 2005లో అతనికి మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన "పద్మభూషణ్ ప్రదానం చేసిందని.కానీ అతను ఆ గౌరవాన్ని తిరస్కరించారని . ఏడు అక్టోబర్ 2010 హైదరాబాదులో గుండెపోటుతో స్వర్గస్తులైనారని ఆయన అన్నారుఅన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న మరియు మండల కార్యదర్శి చంచ బాలయ్య ఉపాధ్యాయులు పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, మేడ జగ్గయ్య, సమ్మెట రఘు, శిరీష తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై రాకపోకలకు అడ్డంగా నిలిచిపోయిన భారీ వాహనం







ఇనుగుర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామ శివారులో గల ఓ గ్రానైట్ క్వారీ నుండి భారీ యంత్రాన్ని తరలిస్తున్న లారీ ఇనుగుర్తి నుండి కేసముద్రంకు వెళ్లే ప్రధాన రహదారిపై అడ్డంగా నిలిచిపోయింది.సుమారు రెండు గంటలకు పైగా ప్రధాన రహదారిపై భారీ వాహనం అడ్డంగా నిలిచిపోవడంతో అటు స్కూల్ కి వెళ్లే బడి పిల్లల బస్సు,ఇటు రైలుకు వెళ్లే ప్రయాణికులు,ఉద్యోగస్తులు వాహనాలతో రోడ్డుపైనే వేచి ఉండాల్సి వచ్చింది.అయితే బడికి వెళ్లే పిల్లలకు ఆలస్యం అవ్వడంతో తల్లిదండ్రులు వారి ద్విచక్ర వాహనాలపై అవతలి వైపుకు ఆగి ఉన్న స్కూల్ బస్సులో ఎక్కించి పంపించారు.ఎట్టకేలకు గ్రానైట్ క్వారీ యాజమాన్యం రెండు గంటలు శ్రమించి రోడ్డుపై ఆగి ఉన్న భారీ వాహనాన్ని తొలగించి ప్రయాణికుల రాకపోకలు జరిగే విధంగా చేశారు.

# స్వాతంత్ర్య భారత ముద్దుబిడ్డలు పండిట్ అష్ఫాకుల్లా ఖాన్ వేడుకలు





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్(సూర్య):పండిట్ అష్ఫాకుల్లా ఖాన్ 124వ జయంతి మరియు ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ 123 వ జయంతిని నేతాజీ సేవా సమితి మానుకోట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక కృష్ణ కాలనీ కంకర బోర్డ్ వద్ద అష్ఫాకుల్లా ఖాన్ గారి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూసుఫ్ విచ్చేసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అదేవిధంగా నేతాజీ సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్ విచ్చేసి మానుకోట బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహం దగ్గర చిత్రపటాన్ని ఏర్పాటు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నేతాజీ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు గారు మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాటంలో అష్ఫాకుల్లా ఖాన్ మరియు రాంప్రసాద్ బిస్మిల్ ఒక పాత్ర మరువలేనిది అని, స్వతంత్ర్య భారత చరిత్రలో వారిద్దరి స్నేహ సంబంధం ఎంతో మరువలేనిది అని గుర్తు చేస్తూ చంద్రశేఖర్ ఆజాద్ ,రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్ మన దేశ సంపదను బ్రిటిష్ వాడు దోచుకోకుండా కాపాడారు అని తెలియజేశారు

మరియు తెలంగాణ ముద్దుబిడ్డ కొమరం భీమ్ దేశ స్వతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటాలను మరువలేనిది అని చెప్తూ యువత స్వతంత్ర్య సమరయోధులను గొప్ప వ్యక్తులను ఎన్నటికీ మరువకూడదని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి మైసరోహిత్, కన్వీనర్ బోనగిరి లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ ఒబ్బిలి శెట్టి రామకృష్ణ, సామ శ్రీనివాస్, శోభన్ బాబు, నితిన్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

గూడూరు అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల సంపత్ భార్య భాగ్యమ్మ మంగళవారం రోజు అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను మానుకోట అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఎండి రసూల్, సీనియర్ నాయకులు ఏదుల ఆదినారాయణ, టౌన్ కార్యదర్శి సుర శ్రీను, బత్తుల వెంకన్న నాగెల్లి వెంకన్న, నాగెల్లి వీరస్వామి, నీలం వినయ్, కారు కరుణాకర్ , జామండ్ల శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

**-తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్**

**-సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్**



తొర్రూర్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ) మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూరాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల నందు నీ పర్మనెంట్ చేసి అర్హులైన వారందరిని ప్రమోషన్లు ఇచ్చే విధంగా. మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు నిర్ణయించాలని చనిపోయిన వ్యక్తి ప్లేసులో వాళ్ల భార్యకు గాని కొడుకులకు గాని కూతుర్లకు గాని అదే ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60%డ% 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్లకు ఆదేశించాలని తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎమ్ఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య. యాకన్న. వెంకట్రాం నరసయ్య. సోమన్న. శంకర్. వెంకన్న. రాజశేఖర్. శ్యామ్ బిక్షపతి. నరసమ్మ. చంద్రమ్మ. సుగుణమ్మ. రాములమ్మ. నాగలక్ష్మి. మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఆధ్వర్యంలో డబుల్ బ్యాడ్మింటన్ పోటీలు

**ఈ నెల 26 27 తేదీలలో కే జగదీష్ సి. ఐ తొర్రూర్**




తొర్రూర్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య )పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీసు వారి సౌజన్యంతో తొర్రూర్ సర్కిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26, 27వ తేదీలలో డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు సిఐ కే జగదీష్ తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనేందుకు కేటగిరి వన్ కింద 40 సంవత్సరాల లోపు వయసు గల వారు, కేటగిరి టు కింద 40 సంవత్సరాల పైబడిన వారిని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బ్యాడ్మింటన్ క్రీడల్లో గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్, క్యాష్ మెమెంటో బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో గెలుపోటములు ఎంపైర్ డిసిషన్ ప్రకారమే నిర్ణయించడం జరుగుతుందని అన్నారు.. ఈ బ్యాడ్మింటన్ పోటీలు 26వ తేదీ నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 25 వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల అభ్యర్థులు శివ 9493258369. రవి 9603488575 నంబర్లకు సంప్రదించవచ్చని కోరారు.

# ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం









**సిపిఐఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): -మహబూబాబాద్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం నగర్ మొదటి మహాసభలు కామ్రేడ్ రావుల రాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. శాఖ మహాసభల విజయ సూచికగా పతాక ఆవిష్కరణ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారామ్ నాయక్ ఆవిష్కరించారు. సంతాప తీర్మానాన్ని టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు చీపిరి యాకయ్య ప్రవేశపెట్టారు. మహాసభలకుపార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాధుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్రజలకు అనేకమైన వాగ్దానాలను ఇచ్చి అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి విమానయానం పోస్టల్ రైల్వే ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వానిది అని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనేకమైన వాగ్దానాలు చేసింది. ఉచిత బస్సు ఉచిత కరెంటు మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ల పెంపు రైతుల రుణమాఫీ అర్హులైన వారందరికీ ఇందిరమ్మఇల్లు నిర్మిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఒకటి రెండు హామీలు మినహా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. ప్రజల సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని వారు గుర్తు చేశారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమ్మయ్య, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు హేమానాయక్ లు పాల్గొని ప్రసంగించారు. పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, ఆఫీస్ కార్యదర్శి మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు

**-వరంగల్ ఎన్ ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం**

**-దంతాలపల్లి వ్యవసాయ అధికారి పి.వాహిని**



దంతాలపల్లి అక్టోబర్22(సూర్య మేజర్ న్యూస్)మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం(ఎన్ ఎఫ్ ఎస్ ఎం ) ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా పొద్దుతిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ ఎఫ్ ఎం కన్సల్టెంట్ సారంగం మరియు టెక్నికల్ అసిస్టెంట్ రవి పాల్గొనడం జరిగింది.
వీరితోపాటు మండల వ్యవసాయ అధికారి పి వాహిని మరియు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్,ఉదయ్ కిరణ్ మరియు శిరీషలు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు వేరుశెనగ పంట క్షేత్ర పరిశీలనలు చేయడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఎన్ ఎఫ్ ఎస్ ఎం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్ సారంగం మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా పథకం కింద ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా పొద్దుతిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని నూనె గింజల సాగులో భాగంగా ఈ పంట అనేది అధిక మొత్తంలో రైతు దిగుబడి పెంచడానికి దోహదపడుతుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ వేరుశనగ పంటలో జిప్సం అప్లికేషన్ ద్వారా అధిక మోతాదులో దిగుబడి సాధించడం జరిగిందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి బొడ్లడ,కుమ్మరి కుంట్ల మరియు దాట్ల గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# సూర్య నాయక్ తండాలో వారాంతపు సంత ఏర్పాటు



శాయంపేట, అక్టోబర్ 22,(సూర్య న్యూస్ ): మండలం లోని సూర్యనాయక్ తండాలో ప్రతి బుధవారం వారాంతపు సంత ( అంగడి) ఏర్పాటు చేసినట్లు సూర్య నాయక్ తండ యూత్ అధ్యక్షులు తీన్మార్ జయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం తండాలో గ్రామ సంత ( అంగడి ) సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహిస్తామని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సంతను వినియోగించుకోవాలన్నారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సూర్య నాయక్ తండాలో సంతను ఏర్పాటు చేసినట్లు ఈ సంతలో కూరగాయలతో పాటు వివిధ రకాలైన వస్తువులను కూడా విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జరుపుల రెడ్డి నాయక్, మాజీ సర్పంచ్ లు భూక్య రమేష్, పోతు కృష్ణమూర్తి, శానం పరమేష్, బాపురెడ్డి, ప్రేమ్ సాగర్, నాయకులు అజ్మీర లక్ష్మణ్, సుమన్, రఘు, వేముల రమేష్, భూక్య భాస్కర్, దాసు జగన్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుకు నోచుకోని మేదరమెట్ల -అంకుషా పూర్ రోడ్డు

### - నరకయాతన పడుతున్న ప్రజలు



మొగుళ్ళపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల అంకుశ పూర్ గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు కోతకు గురై, గుంతలమయంతో నరకం చూపిస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది భారీ వర్షాలకు చలివాగు ఉప్పొంగి పోటెత్తడంతో ఆ వరద తాటికి తారు రోడ్డు పూర్తిగా కొట్టుకపోయిందన్నారు. దాదాపు మూడు కిలోమీటర్లు అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదని తెలిపారు. టు వీలర్ వెహికల్ మాత్రమే వెళ్లడానికి కొంచెం మార్గం సుగ మంగా ఉందని, ఫోర్ వీలర్ వెళ్లాలంటే నాన్న ఇబ్బంది తప్పదని తెలిపారు. సంవత్సరాలు గడుస్తున్న నాయకులు గానీ, అధికారులు గాని పట్టించుకోకపోవడం వల్ల ఎలాంటి మరమ్మత్తులు నోచుకోకపోవడం లేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గాని దృష్టి సారించి రోడ్డు మరమ్మత్తులు చేయించి మార్గాన్ని సుగ మం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ



శాయంపేట,అక్టోబర్ 22,( సూర్య న్యూస్) :హామండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ట్రస్టు ద్వారా ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐదు లక్షలహపరీక్ష ప్యాడ్స్ ను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, రేణుక, సుజాత, లక్ష్మీబాయి, గీత, కుమారస్వామి, రంజిత్ కుమార్, ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు




దుగ్గొండి అక్టోబర్ 22( మేజర్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14, 17 ఇయర్స్ రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జే ఎస్ ఎస్ స్టేడియంలో ఈ నెల 20ననిర్వహించారు.నిర్వహణలో భాగంగా శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనారు.ఎంపికైన క్రీడాకారులుచొప్పరి రామ్ చరణ్ 35 కేజీల విభాగంలో,ఆకుల సాయి తేజ 48 కేజీల విభాగంలో, ఎంబడి అజయ్ 62 కేజీల విభాగంలో, ఎంబడి అక్షయ్ 68 కేజీల విభాగంలో, కొండ్లె రుత్విక్65 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులను శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ ఇటికాల దేవేందర్ నుమంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలనికోరారు. క్రీడలు ఆడడం వలన శారీర క,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు మానసిక స్థితి మెరుగుపడి మానసిక ఒత్తిడిల నుంచి తట్టుకోవచ్చునన్నారు. గెలుపు ఓటములను అనుభవించిన వ్యక్తి ఏ సమస్యనైనా తట్టుకోగలడని, అది ఒక క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని తెలియజేశారు. పోటీ పరీక్షల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడడానికి క్రీడాకారులకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొని వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ, కోచ్ ఇటికాల దేవేందర్, పి ఈ టిలు పాషా,విజయ్, సందీప్, చైతన్య, చందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలి





### -బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న డాక్టర్ విజయచందర్ రెడ్డి

పరకాల రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రం లో బిజెపిని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సం బంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగి స్తున్నదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోరే సురేష్, తండ కుమారస్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర చక్ర పాణి, ఎదునూరి లింగయ్య,కాసగాని రాజ్ కుమార్,జన్ను లింగయ్య, కాసగాని సాయి కుమార్,. ప్రమోద్ కుమార్, పుచ్చకాయల మల్లారెడ్డి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ వారి ఆధ్వర్యంలో డబుల్ బ్యాడ్మింటన్ పోటీలు

### -దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

### -తొర్రుర్ సబ్ డివిజన్ లో ఈనెల26,27 తేదీలలో

దంతాలపల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య )పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీసు వారి సౌజన్యంతో తొర్రూర్ సర్కిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26,27వ తేదీలలో డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను స్థానిక తోర్రుర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనేందుకు కేటగిరి వన్ కింద40 సంవత్సరాల లోపు వయసు గల వారు,కేటగిరి టు కింద 40 సంవత్సరాల పైబడిన వారిని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బ్యాడ్మింటన్ క్రీడల్లో



గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్,క్యాష్ మెమెంటో బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో గెలుపోటములు ఎంపైర్ డిసిషన్ ప్రకారమే నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ బ్యాడ్మింటన్ పోటీలు 26వ తేదీ నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 25 వరకు నిర్ణయించినట్టు తెలిపారు.ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల అభ్యర్థులు శివ 9493258369.రవి9603488575 నంబర్లకు సంప్రదించవచ్చని కోరారు.

## మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయండి

### ఎం.ఈ.ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జి పల్లె ఉదయ్



వరంగల్ ప్రతినిధి అక్టోబర్22 మేజర్ న్యూస్(సూర్య) వరంగల్ లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ పిలుపునిచ్చారు.మంగళవారం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్ యూనిట్ వరంగల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఆగస్టు 1న కేంద్రం ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ కు ఆమోదం తెలిపిందని,ఎస్సీ వర్గీకరణ విషయం లో సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అన్నారు.అందులో భాగంగా ఈనెల 26 వ రోజున హనుమకొండ జిల్లా డి.కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ నందు జరగబోయే ధర్మ యుద్ధ మహాసభను ప్రతి ఒక్క మాదిగ ఉద్యోగులు ఎం.ఆర్.పి.ఎస్ , ఎం.ఎస్.పి, ఎం.ఈ.ఎఫ్ ఏకమై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ల్.నేల్సన్ మాదిగ,అధ్యక్షులుజె.ఆనందం మాదిగ,ఎన్.రాజు మాదిగ,ఓ.ప్రభాకర్ మాదిగ, ఎస్.శ్రీనివాస్ మాదిగ,అశోక్ మాదిగ,ఎ.సుమన్ రాజ్ మాదిగ, చేంద్రకళ మాదిగ,రాణి మాదిగ, సరళ మాదిగ,లీగమ్మ మాదిగ, రాధా మాదిగ,సుజాత మాదిగ, నిర్మల మాదిగ,లలిత మాదిగ శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల జన్మదిన వేడుకలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కట్కూరి



పరకాల రూరల్ అక్టోబర్ 22 మేజర్ న్యూస్:పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసి చైర్మన్ రాజిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , రాయపర్తి మాజీ యంటిసి పర్నం మల్లారెడ్డి , మరియు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు దాసరి బిక్షపతి, బుడిమె రాజయ్య, నల్లెల్ల కుమారస్వామి, బోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి-చంద్రమౌళి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, ఎండి రజాక్ మరియు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి,కడారి విజయ్, బోగం వినయ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మాదిగ ల ధర్మ యుద్ధ మహసభను విజయవంతం చేయండి





### -రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ

పరకాల రూరల్ అక్టోబర్ 2 మేజర్ న్యూస్:పరకాల మండలం కామరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిక్క శ్రీను మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కామరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బోర్ర రాజయ్య మాదిగ.కుల పెద్దమనిషి శ్రీపతి ఐలయ్య.మాజీ వార్డ్ మెంబర్ జేరిపోతుల రాజు.తిక్క భద్రయ్య.నాగయ్య.దిలీపు.రఘుపతి.యశ్వంత్ .వినయ్.రాకేష్ .మాదిగలు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పాత్రికేయుల సంక్షేమానికి “ఐజెయు” కట్టుబడి ఉంది



### కొత్తగూడ,టీయుడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పాషా



కొత్తగూడ, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్ (సూర్య)ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయుల సంక్షేమం కొరకు మొదటినుంచి ఐ జె యు అలుపెరగని పోరాటం చేస్తోందని, టి యు డబ్ల్యూ జే (ఐ జె యు ) కొత్తగూడ మండల అధ్యక్షులు, ఎస్.కె సల్మాన్ పాషా అన్నారు. గత పాలకులు అప్పటి వారి అవసరాలను బట్టి పాత్రికేయులను వాడుకొని ఆతర్వాత విభజించు పాలించు తరహాలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం తో ఐజేయు నేత్రుత్వం లో టి యు డబ్ల్యూ జె (ఐ జె యు), పలు దఫాలుగా జరిపిన చర్చలతో పాత్రికేయుల చిరకాల స్వప్నమైన ఇంటి స్థలాల విషయం ఒక కొలిక్కి వచ్చిందని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఐ జె యు ఆధ్వర్యం లో జరిగే ఆత్మీయ సమావేశం లో ఇళ్ల స్థలాల గురించి స్పష్టత రానున్నదని,ఈ నేపథ్యంనే మంగళ వారం నుండి వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇంటి స్థలాల మరియు పక్కా ఇళ్ల నిర్మాణాలా గురించి ఐజే యు ఆధ్వర్యం లో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని సల్మాన్ పాషా తెలిపారు.జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను సల్మాన్ లాంచనంగా ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సల్మాన్ పాషా తో పాటు ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్,జంగాల వినయ్ కుమార్,శెట్టి పరుశురాం, మొహమ్మద్ అజ్మీర్,మండల ఉపాధ్యక్షులు,గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, ముఖ్య సలాదారు సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ వర్మ, ఈక నరేష్, నాంపల్లి రాజు కుమార్, తాటి సుదర్శన్,ఏజాస్ అలీ, దే సు శ్రీనివాస్, బై రబోయిన, దేవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు సభను విజయవంతం చేయండి



## సభ పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్22 మేజర్ న్యూస్(సూర్య) హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగుతున్న పి డి ఎస్ యూ అర్థ శతాబ్దోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మంగళవారం ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్లో పి డి ఎస్ యు నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశానికి పి డి ఎస్ యు వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ తదితరులు మాట్లాడుతూ దేశంలో జరిగిన నక్సల్ బరి శ్రీకాకుళ సాయుధ రైతాంగ ఉద్యమాలు విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి ఊపిరిని ఇచ్చాయి అన్నారు.ఈ క్రమంలోనే ప్రథమ విప్లవ విద్యార్థి సంఘంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 1974 లో మొదటి మహాసభ జరిగి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు.ఈ నెల తో 59 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెలలో అర్థ శతాబ్దిఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.కావున అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం విప్లవ ప్రజాసంఘాలలో విప్లవోద్యమ నిర్మాణంలో పనిచేస్తున్నారని, రాజ్య హింసకు ,శత్రు దాడులకు గురై అమరులైన వారిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు . విద్యార్థుల సమస్యలపైనే కాక కార్మిక కర్షక మహిళా పోరాటాలకు మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు.ఈ సభకు ప్రముఖ సైంటిస్ట్ కవి గౌహర్ రాజా ప్రొఫెసర్ హరగోపాల్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు బి ప్రదీప్ పి ప్రసాద్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో మైదం సంజీవ పాలకుర్తి సత్యం నళిగంటి విజయ్ పాల్ మైదం పాణి గంగుల దయాకర్ ఇనుముల కృష్ణ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూత





## ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

## ఆర్థిక పరమైన సహాయం చేస్తానని హామీ

## ఎమ్మెల్యే ఆదేశాలతో సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎం ఆర్ ఓ

కాజీపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ డివిజన్ బోడగుట్టలో కొరివి పవన్ కళ్యాణ్ తండ్రి కొరివి ఐలయ్య కిరాయి ఉన్న ఇంట్లో సోమవారం రాత్రి 10:30 సమయంలో విద్యుత్ ఘాతం జరిగడంతో ఇంట్లో ఉన్న ఫర్నిచర్, బట్టలు,టీవీ,వంట సామాగ్రి, ఇతర సామాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి.ప్రమాదం జరిగిన విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంగల కుమార్ యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు.వెంటనే వారు స్పందించి కాజీపేట మండల రెవెన్యూ అధికారి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఫోన్ లో బాధిత కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎం ఆర్ ఓ బావ్ సింగ్, ఆర్ ఐ. శివ కుమార్ స్పందించి సంఘటన స్థలాన్ని పరిశిలించి. వెంటనే 75 కిలోల బియ్యం,5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబానికి సహాయ సహకారం పూర్తిగా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, బిసి సెల్ రాష్ట్ర సమన్వయ కర్త ఇప్ప శ్రీకాంత్, 47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, సిరిల్ లారెన్స్, దొంగలకుమార్, వలిశెట్టి సాయినాథ్, బబ్లు, సిలివేరు విజయ్ భాస్కర్, మేకమల్ల విష్ణు, గుగులోత్ సాయి కుమార్, ఎడ్ల వెంకట్ స్వామి పాల్గొన్నారు.

# పంట నష్టం సర్వే లోపాలను పునఃసర్వే చేయించాలి

**-గ్రామ ప్రముఖుల**

**సర్వేలో అవకతవకలు జరిగాయని రైతుల ఆందోళన**



నెల్లికుదురుఅక్టోబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవల కురిసిన వర్షాలకుచెరువుల తెగిపోయి పంటలు కొట్టుకుపోయి తీవ్రనష్టం తెచ్చిపెట్టాయి.రైతులకు సహాయంగాప్రభుత్వంపంటనష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందివ్వడానికి ఏర్పాటు చేసిన పంటనష్ట సర్వేలోఅవకతవకలు జరిగాయని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం మండలంలోని రాజుల కొత్తపల్లిగ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో పలువురు ప్రముఖులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పంటనష్టం సర్వేలోఅర్హులైన రైతులనుపక్కన పెట్టి,అర్హత లేని వారికి నష్టపరిహారం అందిస్తున్నారని అన్నారు.అధికారులుస్పందించిప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండాపునఃసర్వే నిర్వహించి,అర్హులైన వారికి నష్టపరిహారం ఇవ్వాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోమోడంనరసయ్య,కొండ ప్రతాప్,చినూరి మధుకర్,మహేష్,ప్రవీణ్,దాకూరు సోమయ్య,సంతోష్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**-ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్లమధు**




కురవి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య):కురవి లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ కురవి కమిటీ ఆధ్వర్యంలో కురవి హైస్కూల్లోని పెండింగ్లో ఉన్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థినిలకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు సమీక్ష లు నిర్వహించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న మన ఊరు మన బడి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకో కన్వీనర్ గంధసిరి జ్యోతి బస్సు ఎస్ఎఫ్ఐ కోరి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ మండల నాయకులు అఖిల్ మహేశ్ వినయ్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొత్తగూడ అక్టోబర్ 22 (మేజర్ న్యూస్ ( సూర్య)ములుగు జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రం డిఎల్ఆర్ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, బిట్ల శ్రీనివాస్ కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బొల్లం ఐలయ్య సీనియర్ నాయకులు , బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండలం యువజన సంఘం అధ్యక్షులు, వద్ది సోమయ్య పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వి.ఆర్.ఎస్.వి కాజీపేట ఇంచార్జ్ పిట్టల కళ్యాణ్



కాజీపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) పోలీసుల అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి కాజీపేట ఇన్చార్జ్ పిట్టల కళ్యాణ్ రక్త దానం చేసి కాజీపేట ఏసిపి తిరుమల్, కాజీపేట పిస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సర్వర్ చేతుల మీదుగా అభినందన పురస్కారం అందుకోవడం జరిగింది.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



కురవి అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన నీలం నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరంహోఅనారోగ్యంతో బాధపడుతున్న నాగన బోయిన పిచ్చమ్మ,బలపాల లింగ్యా తండా గ్రామానికి చెందిన లింగ్యానాయక్ కుటుంబాన్ని,మాళోత్ బిచ్చులను రెడ్యానాయక్ పరామర్శించారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్,బి ఆర్ ఎస్ నాయకులుహో చంద్రారెడ్డి, సంజీవనాయక్,రాంలాలాల్, వెంపటి విజయ్, దుస్సరామలింగం,కన్నెగంటి వెంకటరమణ, సంద వెంకన్న,నామ సైదులు రాజు,గాండ్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెపాసిటర్లను వాడాలి ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి



కేసముద్రం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద విద్యుత్‌మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డి ఈ ఈ విజయ్ కోరారు.మండలంలోని అర్పణ పెల్లి గ్రామంలో వ్యవసాయ భూముల్లో మంగళవారం విద్యుత్ శాఖ డి ఈ ఈ ఆధ్వర్యంలో పొలంబాట, విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించి, రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఆటో మెటిక్ స్టార్టారు వాడడం వలన విద్యుత్ నియంత్రిక పాడయ్యే ప్రమాదం ఉందని తెలియచేశారు. విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నాణ్యమైన తీగలు వాడడం,ఇంట్లో, బావుల దగ్గర ఎర్తింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసీ పైపులను వాడాలని కోరారు.విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ మచ్చ ఐలయ్య ,ఏఈ రాజు ,ఎస్ ఎల్ ఐ పెద్దాపురం, లైన్ ఇన్స్పెక్టర్లు రవి,తిరుపతి రెడ్డి తోపాటు పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధన విరుద్ధంగా ప్రవేట్ విద్యాసంస్థలు

**- బివిఎం పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్**



మరిపెడ,అక్టోబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తించి రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా డిఈఓ కు వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనేపురం ఎక్స్ రోడ్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా భారతీయ విద్యా మందిర ప్రైవేటు పాఠశాలలో కనీస సౌకర్యం లేకుండా 850 మంది విద్యార్థులతో పాఠశాల నిర్వహిస్తున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు,సరైన తరగతి గదులు ఫిట్నెస్ లేని బస్సులను అధికమంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాల నిర్వహించకుండా అధిక విధులను వసూలు చేస్తూ గ్రామాలలో పాఠశాల ఏజెంట్లు పెట్టుకొని విద్యార్థులు తల్లిదండ్రులు ఇంటికి పంపి స్కూల్ ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు.అర్హతలు లేని ఉపాధ్యాయుల నియమించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారన్నారు.పాఠశాలలో ఇరుకు గదిలో కనీసం పదిమంది విద్యార్థులు కూడా కూర్చోలేని తరగతుల నిర్మించి అందులో 40 నుంచి 50 మంది ఒక్కొక్క తరగతులలో కూర్చోబెడుతూ విద్యార్థులను అసౌకర్యానికి గురి చేస్తున్నానన్నారు. కనీసం అమ్మాయిలకు సరైన టాయిలెట్ సౌకర్యాలు లేక ఆరుబయట మూత్రవిసర్జనకు వెళ్తున్నారన్నారు.ఇట్టి పాఠశాలను గుర్తించి తక్షణమే రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఏఎస్ఎఫ్ఐ విద్యార్థులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డిబిఎఫ్ ఉపాధ్యక్షుడికి నేతల పరామర్శ



హసన్ పర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని దేవన్నపేటకు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తండ్రి చుంచు వెంకటయ్య ఇటీవల మరణించారు. హసన్‌పర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)మహమ్మద్ పజిల్, ప్రజా సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బండి అశోక్, డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, మంగళవారం పరామర్శించి, చుంచు వెంకటయ్య చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెంచు వెంకటయ్య దేవన్నపేట గ్రామానికి వార్డు మెంబర్ గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో కుమారుడు చుంచు రాజేందర్ మహనీయుల బాటలో పయనిస్తూ సమసమాజ నిర్మాణం కోసమై పాటుపడుతూ పీడత, అణగారిన, బహుజన, మైనారిటీ, మహిళ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరుగకుండ పోరాడుతున్నాడని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఆయన తండ్రి మరణించడం చాలా బాధాకరమని వ్యక్తిగతంగా ఆయన కుటుంబానికి సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, తెలంగాణ లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు సూధమల్ల భాస్కర్, మాల మహానాడు జిల్లా నాయకులు కొమ్మాలు, బోయ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఉపకులపతిని కలిసిన ఉద్యోగ సంఘాల జాక్

హసన్పర్తి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డిని విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో ఉపకులపతిని మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉపకులపతిని కోరగా.. త్వరలో సంఘ నాయకులతో సమావేశమై ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరు మమేకం కావాలని కోరినట్లు తెలిపారు. ఉపకులపతిని కలిసిన వారిలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్, సంగాల రాజమౌళి, డాక్టర్ అకునూరి సుదయ్య, కొడవటిగంటి దయాకర్, సంగాల సుధాకర్, సల్ల చేరాలు, బొచ్చు గోపి, మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లి ఆలయంలో బిఆర్ఎస్ నాయకుల పూజలు



కురవి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)కురవి మండలం అయ్యగారిపల్లి పెద్ద చెరువు గట్టున నూతనంగా నిర్మించిన ఆలయం లో యాదవుల కులదేవతహోగంగమ్మ తల్లి ని బి ఆర్ ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కురవి మండల నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,బజ్జూరి వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరమల్లు, శ్రీనివాస్, బుడిగె లక్ష్మయ్య,దూదిమెట్ల దేవేందర్,చిట్టెపురెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్మణ్,కోడి లింగన్న,తాడబోయిన యాకన్న తదితరులు పాల్గొన్నారు .

# పెండింగ్ బిల్లులు, ఐదు డి.ఏలను వెంటనే విడుదల చేయాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



కేసముద్రం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డి.ఏ లను,పీఆర్సీ, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష లో భాగంగా మొదటి దశ ఉద్యమం పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపే కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ నందు టీపీయుఎస్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు వోమ సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, గంగుల శ్రీనివాస్,కుమార స్వామి ,సత్యనారాయణ, చిలుక నాగయ్య ,పి డి కొమ్ము రాజేందర్,సామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ పార్థివదేహానికి నివాళులర్పించిన చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్



మొగుళ్ల పల్లి అక్టోబర్ 22 మేజర్ న్యూస్ సూర్య మండలంలోని పాత ఇస్సి పేట గ్రామంలో సూత్రపు రాకేష్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉత్సాహవంతుడు, కల్మషం లేని మనస్తత్వం కలిగిన రాకేష్ మృతి తి రని లోటు అని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బొచ్చు సరళ శ్రీనివాస్, ప సరగొండ లక్ష్మయ్య, పసుల తిరుపతి, కాశబోయినకుమార్, జన్నె సదయ్య జన్నె కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన టీయుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం



### -స్టేట్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్.

కేసముద్రం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని, జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈ మేరకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కేసముద్రం మండల నాయకులు, జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, గంట మహేందర్ రెడ్డి, దూదికట్ల రామాచారి, బండారు మధు, పిన్ని రాము, చలమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ








మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):-పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీస్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వొత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసులహోసేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పితెలియజేసారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



### -జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్(సూర్య):నల్గొండ - ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో భాగంగా నేడు ప్రభుత్వడిగ్రీ,జూనియర్ కళాశాలు, గిరిజనఆశ్రమ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలు(బాలికలు మరియు బాలురు) ,సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల,మైనార్టీ గురుకులం, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఓటరు నమోదు పత్రాలను పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మహబూబాద్ వాసి అయిన పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహబూబాబాద్ మండల, జిల్లా పక్షానకోరనైనది. త్వరలో పిఆర్సి, ఐదు డి ఎ ల బకాయిలు ఇప్పించే బాధ్యత పి ఆర్ టి యు తీసుకుంటుందని బద్రి నారాయణ తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు,317 జీవోపై సుదీర్ఘ పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, బి.గీత, హాల్యా నాయక్, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత, కీర్తన రెడ్డి, భవాని, సరిత, సుశీల, శ్రీనివాస్, మహబూబాబాద్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కొప్పుల నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం

### -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న




దంతాలపల్లి అక్టోబర్22 మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ నియోజకవర్గ దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను కలిసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మండల అధ్యక్షుడు భరత్ కుమార్ , బిజెపి నాయకులు భీష్మ సత్యనారాయణ, పద్మాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ధర్మారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మొరంటిప్పర్ పట్టివేత




దామెర:సూర్య(మేజర్ న్యూస్) మంగళవారం సాయంత్రం సమయంలోదామెర క్రాస్ రోడ్ వద్ద గుడెప్పాడ్ నుండి హన్మకొండ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న టిప్పర్ ని పట్టుకోవడంతో అక్రమంగా మొరం తరలిస్తున్నట్లు తెలియడంతో దామెర ఎస్సైకొంక అశోక్ టిప్పర్ నెంబర్ ఏపి16%బూ%1429 గల వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ఇరువైపులా మొక్కలు తొలగింపు



కాశీబుగ్గ 22 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలను మరియు చెట్లను జెసిబి ద్వారా తొలగించడం జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారంగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మరియు 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ జెసిబి డోజర్ ను పంపించడం జరిగింది. ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లోని రోడ్లు మరియు కాల్వలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, ఓర్సు అంజయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారిని ఆదేశించిన మంత్రి సీతక్క

### - అమాయక రైతులను మోసం చేస్తున్న వారి పై క్రిమినల్ కేసులు తప్పవు



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 22 (మేజర్ న్యూస్)నకిలీ పాస్ పుస్తకాలు తయారుచేసి అమాయక రైతులను మోసం చేస్తున్న కేటుగాళ్ల భరతం పట్టాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు ప్రస్తుత ప్రభుత్వంలో దుర్మార్గులు ఆటలు సాగవాని హెచ్చరించారు.పోర్జరి సంతకాలతో పాస్ పుస్తకాలు చేసి రైతులను మోసం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ జిల్లా అధికారి నీ ఆదేశించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి సీతక్క మంగళవారం ఆదేశించారు. అమాయకమైన రైతులను మోసం చేస్తూ ఐఏఎస్, ఫారెస్ట్ జిల్లా అధికారి పోర్జరీ సంతకాలతో నకిలీ పట్టా పాసుపుస్తకాలు సృష్టించి ఇటు బ్యాంకులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపైన సమగ్రమైన విచారణ చేపట్టి నిందితులను గుర్తించి ఇక పై ఇలాంటి సమస్యలు రాకుండా రైతులను మోసం చేస్తున్న వారు భయపడే విధంగా చట్టపరంగా చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి కి ఆదేశాలు సీతక్క ఆదేశాలు జారీ చేశారు

# రాజ్యాధికారంలో వాటా కోసం బీసీలు సమైక్య పోరాటలకు సిద్ధం కావాలి

### -బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు




హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్తరతరాలుగా అన్ని రంగాల్లో అన్యాయానికి గురైన బీసీలు రాజ్యాధికారంలో వాటా కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా సమావేశానికి బత్తిని సదానందం గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే దేశ జన గణనలో బీసీ కులగణన చేపట్టాలని, మంత్రివర్గంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదింప చేయనిచో దేశవ్యాప్తంగా బీసీలఆగ్రహాన్నిచవిచూడవలసివస్తుందనిహెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా యుద్ధ ప్రాతిపదికన కులగణన పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల తక్షణమే విడుదల చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ప్రసంగిస్తూ బీసీల డిమాండ్స్ పరిష్కరించకుంటే పాలకులకు బీసీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. అక్టోబర్ 28 హైదరాబాదులో జరగనున్న బీసీ రాష్ట్ర సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ , బీసీ నాయకులు జక్కురాజుగౌడ్,అనుకారిఅశోక్,ప్రవీణ్గౌడ్ ,రమేష్ , కర్రేలక్ష్మణ్ ,మాలోతుశంకర్నాయక్ ,పోచయ్య ,బి .మల్లయ్య ,అంకుషావలి, కోరపల్లి రమాదేవి , దువ్వ కనక లక్ష్మి పాల్గొన్నారు.

# మంత్రి కొండాను కలిసిన వరంగల్ లీగల్ సెల్ చైర్మన్



వరంగల్ లీగల్: అక్టోబర్ 22 :మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దంపతులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ హైదరాబాద్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అయోధ్య రామ మందిర ప్రతిమను బహుకరించి వారికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో వరంగల్ తూర్పు శివనగర్ లోని ముంపు ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని, వరంగల్ జిల్లా కోర్ట్ లోని జి పి, ఏ జి పి, ఏ పి పి తదితర పోస్టులను పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులకు అవకాశం ఇవ్వాలని, లీగల్ సెల్ బలోపేతనికి కృషి చేసే న్యాయవాదుల ను నియమించాలని మంత్రి ని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టి తో గెలిపించాలి





### -ఎటువంటి రాజకీయ భావజాలం లేనటువంటి సంఘం పిఆర్టియు టిఎస్

### -పిఆర్టియు టిఎస్ అధికార ఎమ్మెల్సీ -అభ్యర్థి పింగిళి శ్రీ పాల్ రెడ్డి

### -పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో ఉధృతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య), మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టి తో గెలిపించాలని పిఆర్టియు టిఎస్ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీ పాల్ రెడ్డి కోరారు. మంగళవారం పిఆర్టియు టిఎస్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటి లోని గర్ల్స్ ఇంజనీరింగ్ కాలేజి, ఎస్డిఎస్సిఈ , కాకతీయ డిగ్రి కళాశాల, పింగిళి మహిళా డిగ్రి తదితర కళాశాలను పిఆర్టియు టిఎస్ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి సందర్శించి అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరూ ఓటు నమోదు చేసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. పిఆర్టియు టిఎస్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడిగా , ఉపాధ్యాయ, అధ్యాపక , విద్యా రంగ సమస్య లపై అవగాహన కలిగి గతములో ఎన్నో సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. గత పిఆర్సి లో 30 శాతం ఫిట్మెంట్ , రిటైర్ మెంట్ వయస్స 61 సంవత్సరాలకు పెంపు , క్వాంటం ఆఫ్ పెన్షన్ వయస్సు 75 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలకు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎటువంటి రాజకీయ భావజాలం లేనటువంటి సంఘం పిఆర్టియు అని అన్నారు. కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, దేవిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.